


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 331, పేజీలు - 08

గురువారం, ఏప్రిల్ 24, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## 35 ఏళ్లలో తొలిసారి లోయ బంద్

**- ఉగ్రవాదంపై కశ్మీరీల ఆగ్రహం**



2లో..

## ఉగ్రదాడిపై భారత్‌కు అమెరికా పూర్తి మద్దతు

**- మోదీకి అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఫోన్ కాల్**



2లో..

# పాకిస్తాన్‌పై భారత్ కఠిన చర్యలు

**- ప్రధాని మోదీ అధ్యక్షతన సీసీఎస్ సమావేశం**

- ఉగ్రదాడి వెనుక బయటి శక్తుల ప్రమేయంపై ఆధారాలు లభ్యం
- పాకిస్తాన్‌తో పలు ఒప్పందాల్ని నిలిపివేసిన భారత ప్రభుత్వం
- భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్) ఈ నిర్ణయం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పాక్ కేంద్రంగా భారత్‌లో ఉగ్రదాడులు జరుగుతున్నాయన్నది జగమెరిగిన సత్యం. తాజాగా జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గామ్ సమీపంలోని బైసరన్ లోయలో లష్కరే తోయిబా అనుబంధ సంస్థ టీఆర్ఎఫ్ సృష్టించిన విధ్వంసాన్ని ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు, నేతలు ఖండిస్తున్నారు. ఈ ఉగ్రదాడికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు, ఆందోళనలు, వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఇక గతంలో లాగే పాక్ భూభాగంపై సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే భారత్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అని ఇప్పటికే పాకిస్తాన్ కూడా అలర్ట్ అయింది. సరిహద్దుల్లో భారీగా సైన్యాన్ని మోహరించింది. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఆయన నివాసంలో జరిగిన కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ-సీసీఎస్ సమావేశంలో ఐదు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.

### పాకిస్తానీ పౌరులకు వీసాల నిషేధం

భారత్‌లోకి పాకిస్తాన్ వాసులకు రాకుండా నో ఎంట్రీ బోర్డు పెట్టేశారు. ఇక భారత్‌లోని పాక్ హైకమిషన్‌ను వెనక్కి వెళ్లాలని ఆదేశించింది. సార్క్ వీసా మినహాయింపు స్కీమ్ కింద పాక్‌వాసులను భారత్‌లోకి ప్రవేశించేందుకు అనుమతి నిరాకరించారు. ఈ స్కీమ్ కింద గతంలో పాకిస్తాన్ పౌరులకు ఇచ్చిన వీసాలను కూడా రద్దు చేశారు. ఇక ఈ వీసాలు పొంది ప్రస్తుతం భారత్‌లో

2లో..

## వాళ్లకు రోజులు దగ్గర పడ్డాయి

**- రక్షణ మంత్రి రాజ్ నాథ్ కీలక ప్రకటన**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** టెర్రరిజం విషయంలో జీరో టోలరెన్స్ విధానాన్ని పాటిస్తామని భారతరక్షణ మంత్రిరాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఉగ్రదాడిపై అతి త్వరలోనే ప్రపంచం ఆశ్చర్యపోయేలా ప్రతీకారం తీర్చుకుటామని స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన టెర్రరిస్టులనే కాదు. ఈ దాడికి సూత్రధారులైన వారిని కూడా వదిలే ప్రసక్తే లేదన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ టెర్రరిస్టులకు బలమైన హెచ్చరిక్ జరీచేశారు. రాజ్‌నాథ్ సింగ్ ఈ దాడిని "పిరికి చర్య"గా ఖండించారు. దాడి చేసిన

2లో..

## బతుకమ్మ కుంటలోనే బతుకమ్మ ఉత్సవాలు

**- అభివృద్ధి పనులను ప్రారంభించిన హైడ్రా కమిషనర్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్‌లోని బాగ్ అంబర్‌పేట్‌లో బతుకమ్మ కుంటకు పూర్వ వైభవం రానుంది. స్థానికుల ఆకాంక్షలను నెరవేరుస్తూ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్థానికుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కమిషనర్



2లో..

## ముగిసిన హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు

**- 77.57 శాతం నమోదైన ఓటింగ్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం ఉదయం ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. మొత్తం పోలింగ్ శాతం 75.57గా నమోదైంది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం, కాంగ్రెస్ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఓటింగ్‌కు దూరంగా ఉంది.

2లో..

## జపాన్ నుంచి హైదరాబాద్‌కు సీఎం రేవంత్

**- 12 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జపాన్ దేశ పర్యటన ముగించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రికి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ప్రతినిధులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఏప్రిల్ నెల 16 నుంచి ఏడు రోజుల పాటు జపాన్ దేశంలో పర్యటించింది. ఈ పర్యటనలో రాష్ట్రానికి 12,062 కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. పలు రంగాల్లో సహకారం, సాంకేతిక భాగస్వామ్యం కోసం చర్చలు జరిపింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబెనీ

2లో..

## ఆ కేసు కొట్టేయండి

**- హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డి పిటిషన్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై నమోదైన పరువు నష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని ఆయన ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేత కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు. బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఆ సభలో అన్నారని వెంకటేశ్వర్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు,

2లో..

# తలొగ్గితే ఎలా.?

**- నమ్ముకున్నోళ్ల గతి అంతేనా?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై పార్టీ నేతలతో పాటు క్యాడర్ కూడా ఒకింత అసహనంతో ఉన్నారు. కూటమి ద్వారా అధికారంలోకి వచ్చినప్పటికీ రాజ్యసభ స్థానాల విషయంలో తలవొగ్గి ఉండటం ఎందుకన్న ప్రశ్న తలెత్తుతుంది. రాజ్యసభకు టీడీపీలో తక్కువ స్థానాలు ఉన్నప్పటికీ ఖాళీ అయ్యే ప్రతి స్థానం కమలం ఖాతాలో పడిపోతే ఇక మనకు వచ్చేది ఎప్పుడంటూ నేతలు ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ క్యాడర్ ఇదే రకమైన ప్రశ్నలు వేస్తున్నారు. గత ఎన్నికల్లో కూటమి ఏర్పాటయినందున అనేక మంది తమ స్థానాలను త్యాగం చేశారు. అదే సమయంలో చాలా మంది సీనియర్లను పోటీకి దూరంగా పెట్టారు. అయితే వారి సేవలను వినియోగించుకుంటామని చెప్పడంతో ఎక్కువ మంది రాజ్యసభ పదవులపై ఆశలు పెట్టుకున్నారు.

**- సీనియర్ నేతల్లో అసహనం..**

టీడీపీలో చాలా మంది సీనియర్ నేతలు గత ఎన్నికల్లో టిక్కెట్లు దక్కకపోయినా కూటమి విజయం కోసం పనిచేశారు. తమకు సుదీర్ఘకాలంగా ఉన్న పరిచయాలను కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ప్రయత్నించారు. అంతే కాదు నియోజకవర్గంలో తమ పట్టు కోల్పోతామని తెలిసినా పార్టీ కోసం వారు కష్టపడి పనిచేశారు. అనేక మంది కొత్త వారికి, యువకులకు అవకాశం ఇవ్వడంతో సీనియర్ నేతలకు టిక్కెట్లు దొరక్కుండా పోయాయి. అయినా అసంతృప్తి లోపల ఉన్నా ఎక్కడా బయటపడకుండా క్యాడర్ కు సర్దిచెప్పి ఎన్నికల్లో విజయం కోసం పాటుపడ్డారు. టీడీపీ అధికారంలోకి వస్తే తమకు నామినేటెడ్ పదవులు వస్తాయని వారు నమ్మకం పెట్టుకున్నారు. అందుకే గత ఎన్నికల్లో కష్టపడి పనిచేశారు.

**- రెండు సీట్లలోనూ..**

కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు బీజేపీ డిమాండ్లకు తలొగ్గుతూ వరసగా వారికి రాజ్యసభ స్థానాలను కట్టబెడుతుండటం పార్టీలో చర్చనీయాంశమైంది. గతంలో వైసీపీకి చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేసినా అందులో రెండింటిలో మాత్రమే టీడీపీ నిలబెట్టింది. రెండింటిలోనూ ఒకటి రాజీనామా చేసి వచ్చిన బీద రవిచంద్ర యాదవ్ కు తిరిగి పదవి ఇచ్చింది. అలాగే మరో రాజ్యసభ పదవి యువకుడైన సానా సతీష్ కు ఇచ్చారు. దీంతో నాడు కూడా సీనియర్ నేతలు పెట్టుకున్న ఆశలు అడియాసలు అయ్యాయి. పార్టీ అధికారంలో లేనప్పుడు తాము కష్టించి పనిచేసినా తమ కష్టాన్ని పార్టీ నాయకత్వం గుర్తించలేదన్న అసహనం కొందరు వ్యక్తంచేశారు.

**- సాయిరెడ్డి స్థానాన్ని..**

తాజాగా విజయసాయిరెడ్డి రాజీనామా చేసిన స్థానాన్ని కూడా బీజేపీకి కేటాయిస్తుండటం పట్ల సీనియర్ నేతలు కలత చెందుతున్నారు. పెద్దల సభలో పార్టీ బలాన్ని పెంచుకోవాల్సిన సమయంలో ఇలా ఒత్తిడులకు తలొగ్గి బీజేపీకి అన్నిస్థానాలను కట్టబెట్టడమేంటన్న ప్రశ్న తలెత్తుతుంది. కేవలం అమరావతి, పోలవరం నిర్మాణం కోసం పదవులను పణంగా పెట్టడం ఎంత వరకూ సబబని కొందరు సూటిగానే ప్రశ్నిస్తున్నారు.
బీజేపీకి ఏపీలో ఉన్న బలం తక్కువేనని తెలిసినా అది అడిగిన వెంటనే ఒప్పుకుని సొంత పార్టీ నేతలను రాజకీయంగా దూరం పెట్టేందుకు పార్టీ అగ్రనాయకత్వం చేస్తున్న పనిని పలువురు తప్పుపడుతున్నారు. ఏపీనుంచి కాకుండా తమిళనాడుకు చెందినవారికి రాజ్యసభ పదవి ఇస్తే ఏ రకమైన సంకేతాలు వెళతాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మన అవసరం వాళ్లకు ఉందని, దానిని ఆలోచించి పదవుల విషయంలో త్యాగరాజులు కావద్దన్నసూచనలు వెలువడుతున్నాయి.

## "నేనంటే నేను" ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి భారీ పోటీ

**- క్యూలో కీలక నేతలు**




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్ష పదవికి భారీ స్థాయిలో పోటీ నెలకొంది. కూటమి అధికారంలో ఉంది. కేంద్ర ప్రభుత్వంలోనూ ఏపీ ఇంపార్టెన్స్ పెరిగింది. అమరావతి, పోలవరం నిర్మాణాలకు ప్రాధాన్యత దక్కుతోంది. ఈ కారణాలతో ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి గతంలో కంటే ప్రాముఖ్యమైందిగా మారిపోయింది. అందుకే ఈసారి ఎన్నడూ లేనంతగా ఆ పదవి కోసం

2లో..

# తెలంగాణ ప్రజల గుండె ధైర్యం బీఆర్ఎస్

**- సభా స్థలిని పరిశీలించిన కేటీఆర్**

- భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడి - ప్రభుత్వ విద్యుత్‌పై నమ్మకం లేదని, 200 జనరేటర్లు ఏర్పాటు
- సభలో కాంగ్రెస్, బీజేపీలపై కేసీఆర్ ప్రసంగిస్తారని వెల్లడి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్ లా మారిందని, ప్రజలంతా గులాబీ పార్టీ వైపు చూస్తున్నారని బిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రజలను రెచ్చగొట్టడం కోసమో, ప్రభుత్వ వ్యతిరేకతను పెంచడం కోసమో కాదని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు జరుపుకునే వేడుక మాత్రమేనని ఆయన అన్నారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో పర్యటించిన ఆయన బిఆర్ ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించారు. జమ్మూ కాశ్మీర్లోని పెహల్గాం దగ్గర జరిగిన ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు .అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ఉద్యమ పార్టీగా, ప్రతిపక్ష పార్టీగా, ప్రభుత్వాన్ని నడిపిన పార్టీగా ఎక్కడ ఉన్నా సరే తెలంగాణ కీర్తిని హిమాలయాల స్థాయికి తీసుకు వెళ్లిన ఘనత బీఆర్ఎస్ దేనని పేర్కొన్నారు. వరంగల్లో అనేక మహాసభలు



నిర్వహించుకున్నాం అని మళ్లీ ఇప్పుడు బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వరంగల్ వేదిక అయిందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం బీఆర్ఎస్ అని, ప్రజలంతా గులాబీ జెండా అన్ని వర్గాలకు అండగా ఉంటుందన్న భావనలో చూస్తున్నారని, తెలంగాణా భవన్ జనతా గ్యారేజ్ లా మారింది అన్నారు. బి ఆర్ ఎస్ చరిత్రలోనే ఇది భారీ

2లో..

## ప్రముఖ వ్యూహకర్తతో జగన్ మంత్రాంగం

**- 2019 ఫార్ములా రిపీట్.?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పార్టీని తిరిగి క్షేత్ర స్థాయి నుంచి పూర్తి స్థాయి లో బలోపేతం చేయటం పైన ఫోకస్ చేసారు. తాజాగా జరిగిన పీఏసీ సమావేశంలోనూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ సభ్యత్వం భీమా సదుపాయం గురించి పార్టీలో కసరత్తు కొన సాగుతోంది. ఇదే సమయంలో జిల్లాల అధ్యక్షుల నియామకం పూర్తి చేస్తున్నారు. జిల్లాల పర్యటన లకు సిద్దం అవుతున్నారు. ఇక, సోషల్ ఇంజనీరింగ్ విషయంలో 2024 లో అంచనాలు తప్పిన జగన్ ఇప్పుడు ఆచి తూచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో భాగంగా తాజా నిర్ణయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి.

**- కూటమి లక్ష్యంగా**

మాజీ సీఎం జగన్ ఓటమి నుంచి కొత్త పాఠాలు నేర్చుకున్నారు. వై నాట్ 175 అనే నినాదంతో 2024 ఎన్నికల బరిలోకి దిగిన జగన్ దారుణమైన ఓటమి పాలయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తవుతోంది. ఈ కాలంలో తాను ఎక్కడ దెబ్బ

2లో..

# ముగిసిన హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలు

మొత్తం 112 ఓట్లలో 88 ఓట్లు పోలయ్యాయి. హైదరాబాద్స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. సుమారు 250 మంది పోలీసులతో బందోబస్తులో పాల్గొన్నారు. బ్యాలెట్ పద్ధతిలో జరగిన ఈ పోలింగ్‌కు ఎక్స్ అఫిషియో సభ్యుల కోసం ఒక పోలింగ్ కేంద్రం, కార్పొరేటర్లకు మరో కేంద్రం ఏర్పాటు చేశారు. 500 పోలింగ్ కేంద్రంలో ఓ మైక్రో అబ్జర్వర్‌తో పాటు, ఓ కౌంటింగ్ సూపర్ వైజర్, 2 సహాయకులతో ఓ టీమ్ను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నిక కోసం 250 మంది పోలీసుల బందోబస్తుతో పాటు మొత్తం 500 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు. దాదాపు 22 ఏళ్ల తర్వాత ఈ ఎన్నిక జరగడం గమనార్హం. ఈ ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ఈ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 25న ఉదయం 8 గంటలకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రారంభమవుతుంది. అధికార యంత్రాంగం ఇప్పటికే లెక్కింపునకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేసింది. ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో కౌంటింగ్ జరగనుంది. ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు పాల్గొనడం, ఓటింగ్ శాతం 78.57కి చేరడం, ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య విజయంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక, ఏప్రిల్ 25న వెలువడే ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి.

## ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంతాప దినాలు

### - జనసేన కార్యాలయాలపై పార్టీ జెండా అవనతం

జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు.జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని శ్రీ పవన్ కల్యాణ్ గారు దిశానిర్దేశం చేశారు. బుధవారం ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండాను అవనతం చేస్తూ సగం వరకూ దించి ఉంచాలని స్పష్టం చేశారు. సాయంత్రం కూడళ్లలో కొవ్వొత్తులు వెలిగించాలని, శుక్రవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా మానవ హారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని ఖండించాలని తెలియచేశారు.

## రాజధాని ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటన

**అమరావతి** గుంటూరు రేంజ్ ఐజీ త్రిపాఠి తో కలిసి మంత్రి నారాయణ ప్రధాని నరేంద్ర మోడీ సభకు వచ్చే రోడ్లను పరిశీలించారు. సభా వేదిక వద్దకు చేరుకునే రోడ్లు,పార్కింగ్ ప్రాంతాలు పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో 64 వేల కోట్ల విలువైన టెండర్లు పిలిచాం. వచ్చే నెల 2 న రాజధాని పనులు ప్రధాని చేతుల మీదుగా రీ లాంచ్ జరుగుతుంది. వచ్చే నెల 2 న ప్రధాని సాయంత్రం 4 నుంచి 5 గంటలవరకు బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. 5 లక్షల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారని అంచనా. రాజధాని లో కొన్ని రోడ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. పోలీసు శాఖ సమన్వయం తో సీఆర్డీఏ సిబ్బంది తో కలిసి రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తున్నాం. మొత్తం 11 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేస్తున్నాం. మంగళగిరి,తాడికొండ, హరిశ్చంద్రపురం, ప్రకాశం బ్యారేజి,వెస్ట్ బైపాస్ మీదుగా సభకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రధాని హెలిప్యాడ్ నుంచి సెక్యూరిటి సూచనల ప్రకారం కిలోమీటర్ మేర రోడ్ షో ఉంటుందని అన్నారు.

## చిన్న ఓదాలలో ఉచిత మెగా వైద్య సేవలు

### - ప్రజల నుండి భారీ స్పందన

**మంథని** మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో బుధవారం మంథని పటేల్ ఐ కేర్ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా మెడికవర్ హాస్పిటల్,కరీంనగర్ సౌజన్యంతో గుండె సంబందిత ఈ సీ జీ, బి పి, మధుమేహ పరీక్షలు, బ్లడ్ షుగర్ , బరువు పరీక్షలను నిర్వహించారు. శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అఫ్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్ సహకారంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది.

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎడ్ల పద్మ బాపు మాట్లాడుతూ వేసవి కాలంలో 41 డిగ్రీల ఎండలో మా గ్రామలో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనియమన్నారు. వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుదుదుల రంజిత్ పటేల్ ,కొండ సురేశ్, వేముల మహేష్, బుద్ధార్తి సంపత్, దాసరిశ్రీను. .డా.చరణ్. , డా.పి.అనీష్ కార్డియాలజీ , మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ ,కో ఆర్డినేటర్ శ్రీకాంత్ మార్కెటింగ్ ఎక్సిక్యూటివ్ శ్రీనివాస్. మెడికల్ టెక్నిషియన్ బృందం పాల్గొన్నారు.

## ఉగ్ర దాడులకు నిరసనగా బిజెపి రాస్తారోకో

### - ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



**పెద్దపల్లి ప్రతినిధి :** జమ్మూకాశ్మీర్ ని ఆనంతనాగ్ జిల్లాలో హిందువులపై జరిగిన ఉగ్రదాడులకు నిరసనగా బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచనల మేరకు పెద్దపల్లి పట్టణ, రూరల్ మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి కమాన్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్థానికంగా ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరిని బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, తంగేడ రాజేశ్వర్ రావు, శిలారపు పర్వతాలు, పొల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, వొల్లే తిరుపతి, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, రాజన్న పటేల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, పూదరి హరీష్, పూరేళ్ల రాజేశం, చొప్పరి కృష్ణ, మధుకర్, కుక్క అంజి, శివ సాయి, బద్రి దేవేందర్ పటేల్, చెలుకల లింగయ్య, మేకల రాజు, జె.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థి ఆత్మహత్య

### - అర్జవాని గూడెంలో విషాదం

### - ఇక వారసుడు లేడని - అమ్మానాన్న కన్నీరు మున్నీరు

పదవ తరగతి పరీక్షలో మరో సారి ఫెయిల్ కావటంతో.. ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలం అర్జావాని గూడెంలో ఈ విషాదం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. అర్జావాని గూడెం గ్రామానికి చెందిన గోవాడ రామకృష్ణ ఓ మినీ వ్యాన్ డ్రైవరు. ఆయనకు ఒక కుమారుడు, ఓ కుమార్తె ఉన్నారు. కుమారుడు గోవాడ అనిల్ కుమార్ ( బిట్టు) పెద తుమ్మిడి హైస్కూలులో గత ఏడాది పదవ తరగతి చదివాడు. కానీ ఫెయిల్ అయ్యాడు. సప్లమెంటరీలోనూ కృతార్థుడు కాలేక పోయాడు. ఈ ఏడాది మళ్లీ పదవ తరగతి పరీక్షకు సిద్ధమయ్యాడు. మళ్లీ ఫెయిల్ కావటంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. బుధవారం ఉదయం తమ ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఏకైక వారసుడు అర్థంతరంగా ఆత్మహత్య చేసుకోవటంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. అర్జావానిగూడెం విషాదంలో మునిగిపోయింది. తమ బిడ్డకు పోస్టుమార్టం జరపొద్దని పోలీసులకు తల్లీదండ్రులు వేడుకున్నారు. గ్రామస్థులు సైతం తల్లిదండ్రులను ఓదార్చి, మద్దతు తెలిపారు.

## "నేనంటే నేను" ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి భారీ పోటీ

తీవ్రమైన పోటీ నెలకొంది. రాష్ట్రంలో, కేంద్రంలో తమకున్న పలుకుబడి దృష్ట్యా ఎవరికీ వారు తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు.

### - దగ్గుబాటి పురందేశ్వరి

ఇప్పటికే రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలుగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరికే మరోసారి ఆ బాధ్యతలు అప్పగించే ఆలోచనలో బీజేపీ అధిష్ఠానం ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. కేంద్రంలో కీలక పదవికి ఆమెను తీసుకు వెళ్లాలని భావించినా 2024 ఎన్నికల సమయంలో కీలకంగా ఆమె వ్యవహరించడం ఎన్టీఆర్ కుమార్తె అనే సెంటిమెంట్ ప్రజల్లో ఉండడం టిడిపి నేతలు, జన సైనికులు కూడా ఆమెతో గౌరవంగా ఉండడం పార్టీకి కలిసి వస్తుందని కేంద్ర స్థాయి నేతలు భావిస్తున్నారు. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేని పనితీరు మరోసారి కలిసి వచ్చే ఛాన్స్ ఉంది. ఇటీవలే ఆమె కుటుంబంతో నారా కుటుంబం కూడా కలిసిపోయిన పరిస్థితులు బేరీజు వేసుకుని పురందేశ్వరికే మరికొంత కాలం పార్టీ బాధ్యతలు అప్పజెప్పాలని కేంద్ర బీజేపీలోని ఒక వర్గం భావిస్తోంది.

### - సుజనా చౌదరి

ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న వ్యక్తుల్లో విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సత్యనారాయణ చౌదరి అలియాస్ సుజనాచౌదరి ఒకరు. 2019 ఎన్నికల్లో టిడిపి ఓటమి తర్వాత తప్పనిసరి పరిస్థితుల్లో బీజేపీలో చేరిన ఆయన అప్పటి నుంచి పార్టీకి నమ్మకంగా పని చేస్తూ వస్తున్నారు. ఆర్థికంగా సామాజికంగా బలమైన వ్యక్తి కావడంతోపాటు కేంద్ర స్థాయిలో పలుకుబడి కూడా గట్టిగానే ఉంది. 2024 ఎన్నికల్లో చాలా కీలకంగా వ్యవహరించిన ఆయనకు టిడిపి హైకమాండ్‌తో కూడా దగ్గర పరిచయాలు ఉన్నాయి. అంతేకాకుండా ఇటీవల వైసీపీలో నుంచి బయటికి వచ్చిన ఒక కీలక నేత ఆ నిర్ణయం తీసుకునేలా చక్రం తిప్పింది సుజనా చౌదరే అని త్వరలోనే ఆ వ్యక్తి బిజెపిలో చేరతారని ఏపీ రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఈ ప్రచారంలో వాస్తవం ఎంత ఉన్నా సుజనా చౌదరికి బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పజెప్పినట్లయితే పార్టీని బలోపేతం చేసేలా కీలక వ్యక్తులను ప్రముఖులను పార్టీ వైపు ఆకర్షించేలా చేయగల సమర్థత సుజనా చౌదరికి ఉందని ఆయన వర్గం చెబుతూ వస్తోంది. సుజనా చౌదరి కూడా ఆ దిశగా తన ప్రయత్నాలు ముమ్మరం చేశారన్న సంకేతాలు అందుతున్నాయి.

### - విష్ణు వర్ధన్ రెడ్డి

బిజెపి ఈసారి రాయలసీమనేతకు రాష్ట్ర అధ్యక్ష పదవి కట్ట పెట్టాలంటే అది దక్కేది విష్ణువర్ధన్ రెడ్డికే. ఇప్పటికే ఆ దిశగా తన ప్రయత్నాలు తీవ్రతరం చేశారాయన. యువనేత కావడం ప్రత్యర్థులకు సీరియస్‌గా సమాధానం చెప్పడం పార్టీకి విధేయుడుగా ఉండడం ఇవన్నీ ఆయనకి కలిసి వచ్చే అంశాలు కాగా కాస్త దూకుడు స్వభావం చిక్కులు తెచ్చి పెడుతూ ఉంటుంది. కానీ ఎలాగైనా బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం తన వంతు ప్రయత్నం ఆయన ముమ్మరంగా చేస్తున్నారు.

### జీవీఎల్ నరసింహరావు

బీజేపీ కేంద్ర నాయకత్వం వద్ద అత్యంత పలుకుబడి గల వ్యక్తి. కేంద్ర విధానాలపైన రాష్ట్ర సమస్యలపైన లోతైన అవగాహన ఉన్న వ్యక్తి ఈయనే. 2024 ఎన్నికలకు ముందే ఏపీకి షిఫ్ట్ అయిన జీవీఎల్ నరసింహరావు కొంతకాలం పాటు వైజాగ్‌కు మాత్రమే పరిమితం అయిపోయారు. ఇప్పుడు మారిన పరిణామాల దృష్ట్యా రాష్ట్ర రాజకీయాల్లో కీలక బాధ్యతలు నిర్వహించాలని భావిస్తున్నారు. పైపెచ్చు మొదటి నుంచి బిజెపీతోనూ సంఘ్ పరివార్‌తోనూ లోతైన సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తిగా జివిఎల్ బిజెపి కేంద్ర నాయకత్వం దృష్టిలో గుడ్ లుక్స్‌లో ఉన్నారు.

### మాధవ్

బిజెపి రాష్ట్రంలో కష్టకాలంలో ఉన్న సమయంలోనూ నిబద్ధతతో పనిచేసిన వ్యక్తిగా మాధవ్‌కు గుర్తింపు ఉంది. గతంలో విపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై మాట్లాడిన అనుభవం ఉంది. వివాదరహితుడు కావడంతోపాటు ఉత్తరాంధ్రకు చెందిన నాయకుడిగా ఉన్న పేరు అందరితో కలిసిపోయే మనస్తత్వం మాధవ్‌కు ప్లస్ పాయింట్స్. మంచివాడు సమర్థుడు అనే పేరు ఉన్నా మిగిలిన వారితో పోలిస్తే కేంద్ర నాయకత్వం దగ్గర రాష్ట్ర అధ్యక్షుడు పదవి కోసం ఆ స్థాయిలో లాబీయింగ్ చేయగలడా అనే దానిపై పదవి దక్కుతుందా లేదా అనేది ఆధారపడి ఉంటుంది.ప్రధానంగా ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న వ్యక్తులు వీరే. వీళ్ళే కాకుండా క్షత్రియ సామాజిక వర్గం నుంచి విష్ణుకుమార్ రాజు లాంటివాళ్ళు లైన్‌లోనే ఉన్నా ఇప్పటికే ఆ సామాజిక వర్గానికి కేంద్రమంత్రి పదవి ఇచ్చారు. కాబట్టి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇస్తారా లేదా అనేది డౌటే. ఏదైనప్పటికీ గతంలో ఎన్నడూ లేనంతగా ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం తీవ్రమైన పోటీ అయితే నెలకొని ఉంది. పైన చెప్పిన పేర్లలో ఒకరిని కేంద్ర అధినాయకత్వం గుర్తిస్తుందా లేక మరొక అనూహ్యమైన పేరును తెరపైకి తెస్తుందా అనేది చూడాలి.

## భారత్ కఠిన చర్యలు

ఉంటున్న పాక్ పౌరులు 48 గంటల్లో దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు.

### - సింధు నదీ జలాల ఒప్పందం రద్దు

అంతేకాకుండా రెండు దేశాల మధ్య కీలకంగా ఉన్న సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం పాకిస్తాన్ పూర్తిగా ఆపేసేవరకు 1960లో చేసుకున్న ఈ ఒప్పందం తక్షణమే నిలిపివేయబడుతుందని తెలిపింది.

### - వాగా-అటారీ సరిహద్దు మూసివేత

ఇక భారత్–పాక్ దేశాల మధ్య ఉన్న అట్టారీ చెక్‌పోస్ట్‌ను ఇప్పటికిప్పుడు మూసివేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. సంబంధిత పత్రాలతో ఇప్పటివరకు అట్టారీ చెక్‌పోస్ట్ దాటి భారత్‌లోకి వచ్చిన వారు మే 1వ తేదీ లోపు వెనక్కి వెళ్లిపోవాలని తేల్చి చెప్పింది.

### - భారత్ లోనే పాకిస్తాన్ సలహాదారులు వెళ్లిపోవాలని ఆదేశం

ఢిల్లీలోని పాకిస్తాన్ రక్షణ, సైనిక, నేవీ, వైమానిక సలహాదారులు వారం రోజుల్లో తమ దేశానికి వెళ్లిపోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.

### - పాకిస్తాన్‌లోని భారత రాయబార కార్యాలయం మూసివేత

ఇక అదే సమయంలో ఇస్లామాబాద్‌లోని భారత్ హై కమిషన్ తరఫున ఉంటున్న రక్షణ, నేవీ, వైమానిక సలహాదారులను వెనక్కి రప్పిస్తున్నట్లు ప్రకటించింది. పాక్ హై కమిషన్లలోని ఈ పోస్టులు రద్దు చేస్తున్నట్లు తెలిపింది.

## వాళ్లకు రోజులు దగ్గర పడ్డాయి

వారిని మాత్రమే కాకుండా, వారి వెనుక ఉన్న శక్తులను కూడా మేము చేరుకుంటాము. దోషులకు త్వరలోనే స్పష్టమైన, బలమైన సమాధానం లభిస్తుందని హెచ్చరించారు. ఈ దాడిని ఒక నిర్దిష్ట మతాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన చర్యగా వర్ణించారు. ప్రభుత్వం తీసుకునే చర్యలపై నమ్మకం ఉంచాలని దేశ ప్రజల్ని కోరారు. రాజ్‌నాథ్ సింగ్ బుధవారం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి, ఎయిర్ చీఫ్ మార్షల్ ఎకె సింగ్, రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్‌లతో 2.5 గంటల సమావేశం నిర్వహించి, జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా పరిస్థితిని సమీక్షించారు. ఈ దాడి తర్వాత పర్యాటక రంగంలో భద్రతా " భయాలను"ను తగ్గించేందుకు సైన్యం, పారామిలిటరీ బలగాల శాశ్వత మోహరింపును ప్లాన్ చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. కశ్మీర్ ఉగ్రదాడిని భారత ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. పాకిస్తాన్ కూడా భారత్ తమపై దాడి చేయడం ఖాయమన్న నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. దాడి చేస్తే కాచుకోవడానికి సిద్ధమని సంకేతాలు పంపుతూ సరిహద్దుల వద్ద యుద్ధ విమానాలను మోహరిస్తోంది. సైనికుల్ని అప్రమత్తం చేస్తోంది. అయితే పాకిస్తాన్ రక్షణ బడ్జెట్ లో నిధులు కేటాయించడంలేదు. సైనికులకు జీతాలు ఇస్తే గొప్పన్నట్లుగా ఉంది. వారి యుద్ధ సన్నాహాలన్నీ పైకి మాత్రమేనని అంటున్నారు. భారత్ ఒక్క రోజు చేసే దాడితో పాకిస్తాన్ పరిస్థితి ఘోరంగా మారుతుంది. అక్కడి ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక సమస్యల్లో ఉంది. ఇప్పుడు భారత్ దాడి చేస్తే పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోతుంది.

## జపాన్ నుంచి హైదరాబాద్‌కు సీఎం రేవంత్

కంపెనీతో ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంలో మొత్తం అంచనా పెట్టుబడి రూ. 5 వేల కోట్లుగా కాగా.. తొలుత వెయ్యి కోట్లతో ప్రారంభ పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం చేసుకున్నారు ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా 30 వేల ఉద్యోగాలు రానున్నాయి. ఇక, జపాన్ దేశంలో తెలంగాణ యువతకు 500 ఉద్యోగ నియామకాలకు టామ్ కామ్.. టెర్న్.. రాజ్ గ్రూప్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ఆ సంస్థ అంగీకారం తెలిపింది. మరోవైపు, రుద్రారంలో రూ. 562 కోట్లతో ఎలక్ట్రికల్ పరికరాల తయారీ ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు తోషిబా ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియాతో జపాన్ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి టీం ఒప్పందం చేసుకుంది. రూ. 10,500 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు ఎన్టీటీ డేటా, నెయిసా కంపెనీలతో అంగీకారం కుదుర్చుకుంది.

## 35 ఏళ్లలో తొలిసారి లోయ బంద్

శ్రీనగర్ (ప్రశ్న న్యూస్) జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా కశ్మీర్ లోయ బుధవారం నాడు నిరసనలతో అట్టుడికింది. ఈ దారుణ మారణకాండను ఖండిస్తూ లోయ వ్యాప్తంగా సంపూర్ణ బంద్ పాటించారు. గత 35 ఏళ్లలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కశ్మీర్‌లో ఇలాంటి సంపూర్ణ బంద్ జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి ఈ రక్తపాతాన్ని తీవ్రంగా ఖండించారు. పౌర సమాజ సభ్యులు, వ్యాపార సంఘాలు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, సాధారణ పౌరులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. బాధితులకు, వారి కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని తక్షణమే గుర్తించి కఠినంగా శిక్షించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఇలాంటి హింసాత్మక చర్యలను ఏమాత్రం సహించరాదని నిరసనకారులు అధికారులను డిమాండ్ చేశారు. శాంతి, న్యాయం, మత సామరస్యానికి కశ్మీరీలు కట్టుబడి ఉన్నారని ఈ నిరసన ప్రదర్శన చాటి చెప్పింది. మరోవైపు, కశ్మీర్‌లోని అన్ని పాఠశాలల్లోనూ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. బుధవారం ఉదయం అసెంబ్లీల సమయంలో మరణించిన పర్యాటకుల ఆత్మశాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు, సంతాప సమావేశాలు నిర్వహించారు.

## ఉగ్రదాడిపై భారత్‌కు అమెరికా పూర్తి మద్దతు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ బుధవారం మధ్యాహ్నం ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఈ హేయమైన దాడి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన వాన్స్, ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి అమెరికా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రస్తుతం ఆగ్రాలో ఉన్న వాన్స్ ప్రధాని మోదీతో ఫోన్‌లో మాట్లాడుతూ, పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో భారత ప్రజలకు అమెరికా అండగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై ఉమ్మడి పోరులో అవసరమైన పూర్తి సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు వాన్స్‌ల మద్దతు, సంఘీభావ సందేశాలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపినట్లు విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

## బతుకమ్మ కుంటలోనే బతుకమ్మ ఉత్సవాలు

మాట్లాడుతూ రాబోయే బతుకమ్మ ఉత్సవాల నాటికి కుంటను అన్ని విధాలుగా సిద్ధం చేస్తామని స్పష్టం చేశారు. బతుకమ్మ కుంటకు సంబంధించిన కోర్టు వివాదం మంగళవారం నాడు కొలిక్కి వచ్చిందని ఆయన తెలిపారు. సిటీ సివిల్ కోర్టు చారిత్రక తీర్పునిచ్చింది. బతుకమ్మ కుంట చెరువు కాదు ఆ స్థలం నాదే అని కోర్టుకెక్కిన యెడ్ల సుధాకర్ రెడ్డి వాదనలో నిజం లేదని తేల్చి చెప్పింది. యెడ్ల సుధాకర్ రెడ్డి వేసిన సివిల్ సూట్‌ను సిటీ సివిల్ కోర్టు డిస్మిస్ చేసింది. రెవెన్యూ రికార్డులు, విలేజ్ మ్యాప్‌లు, సేటిలైజ్ ఇమేజ్‌లు, సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల ఆధారంగా బతుకమ్మ కుంటపై హైడ్రా తరఫు న్యాయవాదులు బలమైన వాదనలు వినిపించారు. దాదాపు నెల రోజుల పాటు వాదోపవాదాల అనంతరం సిటీ సివిల్ కోర్టు జడ్జి ఎం. వెంకటేశ్వర రావు బతుకమ్మ కుంటకు ప్రాణం పోస్తూ తీర్పునిచ్చారు. ఈ తీర్పుతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు ఆటంకాలు తొలిగాయి. యుద్ధ ప్రాతిపదికన ఈ చెరువు పునరుద్ధరణ, అభివృద్ధి సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ చెరువును అభివృద్ధి చేస్తే పరిసర ప్రాంతాలన్నీ ఆహ్లాదకరంగా మారుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పనులకు సహకరించాలని స్థానిక ప్రజలను ఆయన కోరారు. అభివృద్ధి పనులకు తమ పూర్తి సహకారం ఉంటుందని స్థానికులు కమిషనర్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ తన లోగోను మార్చుకుంది. జలవనరులను సూచించేలా కొత్త లోగోను తెలంగాణ ప్రభుత్వం రూపొందించింది. గతంలో ఉన్న లోగో గ్రాండ్‌గా కనిపించగా కొత్త లోగో మరింత సరళంగా, అర్థవంతంగా ఉంది. హైడ్రా కార్యాలయం, వాహనాలు , సిబ్బంది యూనిఫాంపై ఈ కొత్త లోగోను ఉపయోగిస్తారని అధికారులు తెలిపారు.

## తెలంగాణ ప్రజల గుండె ధైర్యం బీఆర్ఎస్

బహిరంగ సభ కాబోతుందని కేటీఆర్ వెల్లడించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, సభకు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. 40 వేల వాహనాలు వచ్చినా పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.10లక్షల వాటర్ బాటిల్స్, 10లక్షల మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నామని, ఏ వైపు నుంచి వచ్చిన వాహనాల కైనా సరే ఇబ్బంది లేకుండా పార్కింగ్ ఉంటుందని అన్నారు. దాదాపు 100 మంది డాక్టర్ల టీమ్ ను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ చరిత్రలోనే ఇది అతి పెద్ద సభకు అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కెసిఆర్ ని చూడడం కోసం కేసీఆర్ మాటలు వినడం కోసం గ్రామ గ్రామాల నుంచి ప్రజలు తరలి వచ్చేందుకు ఎదురుచూస్తున్నారని కేటీఆర్ అన్నారు. రైతులు ఎడ్లబండ్ల పైన సభ కోసం తరలివస్తున్నారు మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, బిజెపి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తారని పేర్కొన్నారు.

## ప్రముఖ వ్యూహకర్తతో జగన్ మంత్రాంగం

తిన్నదీ ఏ నిర్ణయాలు తనకు ఈ ఫలితానికి కారణమయ్యాయనేది జగన్ విశ్లేషించారు. దీంతో తన నిర్ణయాలను మార్చుకుంటూ వచ్చే ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. ముందుగా పార్టీ ప్రక్షాళన – బలోపేతం పైన ఫోకస్ చేసా రు. జిల్లాల అధ్యక్షుల నుంచి పీఏసీ వరకు సామాజిక – ప్రాంతీయ సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ సీనియర్లకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఇదే సమయంలో జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న ఒక ప్రముఖ వ్యూహకర్తతోనూ కొంత కాలంగా మంత్రాంగం సాగిస్తున్నట్లు సమాచారం.

### 2019 ఫార్ములాతో

2019 ఎన్నికల సమయంలో ప్రశాంత్ కిశోర్ జగన్ కోసం పని చేసారు. ఆ తరువాత దూరమయ్యారు. 2024 లో రిషి రాజ్ సింగ్ పని చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పుడు, బెంగళూరు కేంద్రంగా ఈ వ్యూహకర్తతో భవిష్యత్ కార్యాచరణ డిసైడ్ చేస్తున్నట్లు సమాచారం. 2024 ఎన్నికల సమయంలో జగన్ కొత్త తరహా సోషల్ ఇంజనీరింగ్ పేరుతో సరికొత్త సమీకరణాల ను అమలు చేసారు. అభ్యర్థుల నియోజకవర్గాల మార్పు – టికెట్ల ఖరారు లో చేసిన ప్రయోగాలు బెడిసి కొట్టాయి. దీంతో, ఇప్పుడు తిరిగి తనకు దూరమైన వర్గాలకు దగ్గర అయ్యే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లాల అధ్యక్షుల నియామకం కూటమికి మూలాలుగా ఉన్న వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రధానంగా గోదావరి, ఉమ్మడి విశాఖ జిల్లాల్లో జగన్ 2019 లో అన్ని సామాజిక వర్గాల మద్దతు కూడగట్టేలా టికెట్ల కేటాయింపు పార్టీలో బాధ్యతలు వరుస సమావేశాలు వారి అవసరాలకు అనుగుణంగా హామీలు ఇచ్చి అందరి మద్దతు పొందారు.

### ఓటమితో మారిన రూటు

ఫలితంగా పవన్ పార్టీ పోటీలో ఉన్నా మెజార్టీ కాపు ఓటింగ్ వైసీపీకే దక్కింది. టీడీపీ 23 సీట్లకు పరిమితం కాగా, జగన్ కు 151 సీట్లు వచ్చాయి.

ఇప్పుడు తిరిగి జగన్ అందరివాడుగా మారాలని ప్రయత్నిస్తున్నారు. పార్టీ నియామకాల్లో గత అయిదేళ్లు నిర్ణయానికి భిన్నంగా తాజాగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అదే సమయంలో పార్టీ కేడర్ కు దూరం కావటంతో జరిగిన నష్టం గుర్తించారు. ఇప్పుడు కార్యకర్తలకు ఇచ్చే ప్రాధాన్యత పదే పదే చెబుతున్నారు. వచ్చే నెల నుంచి తాడేపల్లిలో కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉండాలని డిసైడ్ అయ్యారు. జూన్ నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించాలని జగన్ నిర్ణయించారు. దీంతో ఇప్పుడు జగన్ తిరిగి 2019 తరహాలో అమలు చేస్తున్న ఇంజనీరింగ్ ఎంత వరకు కలిసి వస్తుందనేది చూడాల్సి ఉంది.

## ఆ కేసు కొట్టేయండి

కేసు విచారణ ప్రక్రియను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు సమర్పించారు. ఈ నేపథ్యంలో, ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న విచారణను నిలిపివేయాలని, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేసు విచారణపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే తనకు కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కూడా ఆయన తన పిటిషన్‌లో అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది.

# చైనా టూ అమెరికా..వయా కొరియా

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. ఏప్రిల్ 2న రష్యా, ఉత్తర కొరియా మినహా మిగతా దేశాలపై ఈ టారిఫ్‌లు అమలులోకి వస్తాయని ప్రకటించారు. తర్వాత వారానికే టారిఫ్‌ల అమలు మూడు నెలలు వాయిదా వేశారు. అయితే అమెరికా సుంకాలకు ప్రతీకారంగా చైనా కూడా సుంకాలు విధించడం.. అమెరికా బెదిరింపులకు భయపడకపోవడంతో చైనాపై భారీగా సుంకాలు విధించారు. ప్రస్తుతం చైనా దిగుమతులపై 245 శాతం సుంకాలు అమలు చేస్తోంది. దీంతో చైనా సుంకాల భారం తప్పించుకునేందుకు కొత్త దారులు వెతుకుతోంది.అమెరికా చైనాపై 245 శాతం ప్రతీకార సుంకాలు విధించింది. ప్రపంచ వ్యాప్తంగా సుంకాల అమలు మూడు నెలలు వాయిదా వేసినా.. చైనాపై మాత్రం అమలు చేస్తోంది. దీంతో చైనా టారిఫ్‌ల భారం తప్పించుకునేందుకు అడ్డదారులు వెతుకుతోంది. ఇటీవల దక్షిణ కొరియాపై అమెరికా 25% టారిఫ్‌లు విధించింది. అయితే ఈ టారిఫ్‌లు ప్రస్తుతం అమలు ఆవడం లేదు. దీంతో చైనా తన ఉత్పత్తులను 'మేడ్ ఇన్ కొరియా' అని లేబుల్ చేసి, అమెరికా మార్కెట్‌లోకి చొప్పించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ చర్య ద్వారా చైనా ఉత్పత్తులు తక్కువ టారిఫ్‌లతో అమెరికాలోకి ప్రవేశించే అవకాశం ఉంది, ఇది దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపవచ్చు.దక్షిణ కొరియా కస్టమ్స్ అధికారులు ఈ సమస్యను గుర్తించి, అమెరికా అధికారులతో సంయుక్త దర్యాప్తును ప్రారంభించారు. ఈ దర్యాప్తు ద్వారా చైనా ఉత్పత్తులపై తప్పుడు లేబులింగ్‌ను అడ్డుకోవడం, అలాగే అంతర్జాతీయ వాణిజ్య నిబంధనల ఉల్లంఘనను నిరోధించడం లక్ష్యంగా ఉంది. ఈ సమస్య వల్ల దక్షిణ కొరియా ఉత్పత్తుల పరిశ్రమలకు ఆర్థిక నష్టం, అలాగే అమెరికాతో వాణిజ్య సంబంధాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది.చైనా ఈ విధమైన వ్యూహాలను అవలంబించడం వల్ల అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు భంగం కలుగుతుంది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల ప్రకారం, ఉత్పత్తి యొక్క మూలం స్పష్టంగా తెలియజేయాలి. చైనా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ, తప్పుడు లేబులింగ్‌తో అమెరికా మార్కెట్‌ను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ఇది దక్షిణ కొరియాతో పాటు ఇతర దేశాల వాణిజ్య సంబంధాలపై కూడా ప్రభావం చూపవచ్చుదక్షిణ కొరియా మరియు అమెరికా ఈ సమస్యను నిశితంగా పరిశీలిస్తున్నాయి. చైనా ఉత్పత్తులపై కఠిన తనిఖీలు, అలాగే అంతర్జాతీయ సమాజంతో కలిసి చైనాపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ సంఘటన వాణిజ్య యుద్ధాలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది, దీని పర్యవసానాలు ఆసియా మరియు పశ్చిమ దేశాల ఆర్థిక వ్యవస్థలపై పడవచ్చు. ఈ సమస్య అంతర్జాతీయ వాణిజ్యంలో నీతి, నిజాయితీల ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తోంది.

# అక్షరాలా 400 నిమిషాలు..

## – అభిమానులకు నాగ చైతన్య ఊహించని సర్ప్రైజ్!

**న్యూఢిల్లీ :** చాలా కాలం తర్వాత అక్కినేని నాగచైతన్య 'తండేల్' చిత్రం తో భారీ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి అక్కినేని అభిమానుల్లో ఫుల్ జోష్ ని నింపిన సంగతి తెలిసిందే. అంతకు ముందు నాగ చైతన్య నటించిన సినిమాలు మాత్రమే కాదు, అక్కినేని కుటుంబ హీరోల సినిమాలన్నీ బాక్స్ ఆఫీస్ వద్ద డబుల్ డిజాస్టర్స్ గా నిలిచాయి. అభిమానులు అక్కినేని హీరోల బాక్స్ ఆఫీస్ స్టామినా పై ఆశలు వదిలేసుకుంటున్న సమయంలో నాగ చైతన్య 'తండేల్' ద్వారా వాళ్లకు సరికొత్త ఆశలు చిగురించేలా చేసాడు. ఈ సినిమా అక్కినేని కుటుంబానికి మొట్టమొదటి వంద కోట్ల సినిమా అని చెప్పొచ్చు. ఈ చిత్రానికి ముందే నాగ చైతన్య 'దూత' అనే వెబ్ సిరీస్ ద్వారా కం బ్యాక్ ఇచ్చాడు. విక్రమ్ కే కుమార్ దర్శకత్వం లో తెరకెక్కిన ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అయ్యి సెన్సేషనల్ హిట్ గా నిల్చింది.అమెజాన్ ప్రైమ్ సంస్థలో అత్యధిక వ్యూస్ ని సొంతం చేసుకున్న సిరీస్ గా ఇది సరికొత్త రికార్డు ని నెలకొల్పింది. ఈ సిరీస్ కి సీక్వెల్ కూడా త్వరలోనే రాబోతుంది. ఈ సీక్వెల్ ఎప్పుడు వస్తుంది అనే దానిపై క్లారిటీ రాలేదు కానీ, నాగ చైతన్య చేసిన మరో వెబ్ సిరీస్ గురించి క్లారిటీ వచ్చేసింది. ప్రస్థానం, వెన్నెల, రిపబ్లిక్ లాంటి అద్భుతమైన చిత్రాలను టాలీవుడ్ కి అందించిన దేవాకట్టా, నాగ చైతన్య తో మయసభఅనే పొలిటికల్ వెబ్ సిరీస్ ని రూపొందించాడు. సుమారుగా 400 నిమిషాలు, అంటే 6 గంటలకు పైగా ఉండే ఈ వెబ్ సిరీస్ ని సోనీ లివ్ సంస్థ స్ట్రీమింగ్ చేయబోతుంది. ఈ వెబ్ సిరీస్ గురించి దేవాకట్టా మాట్లాడుతూ ఈ ఏడాది చివర్లో ఈ వెబ్ సిరీస్ ని సోనీ లివ్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చెప్పుకొచ్చాడు.దేవాకట్టా పొలిటికల్ థ్రిల్లర్స్ ని తీయడం లో సిద్ధహస్తుడు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆయనంత గ్రిప్పింగ్ గా సౌత్ లో పొలిటికల్ మూవీస్ ఎవ్వరూ చెయ్యలేరు అని చెప్పడం లో ఎలాంటి అతిశయోక్తి లేదు. ముఖ్యంగా ఆయన రాసే డైలాగ్స్ చిరకాలం మన మనస్సులో గుర్తుండిపోయేలా ఉంటాయి. అలాంటి డైరెక్టర్ తో ఇలాంటి వెబ్ సిరీస్ చేయడాన్ని చూస్తుంటే మరోసారి నాగచైతన్య కుంభస్థలం బద్దలు కొట్టేలా ఉన్నాడని అంటున్నారు విశ్లేషకులు. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ కి సంబంధించి మరికొన్ని వివరాలు తెలియనున్నాయి. ఇకపోతే నాగ చైతన్య ప్రస్తుతం 'విరూపాక్ష' డైరెక్టర్ కార్తీక్ తెరకెక్కిస్తున్న మిస్టిక్ థ్రిల్లర్ లో నటిస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ కార్యక్రమాలను జరుపుకుంటున్న ఈ సినిమా ఆడియన్స్ ని షాక్ కి గురి చేసేలా ఉంటుందని అంటున్నారు. ఈ ఏడాదిలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

# విజయవంతంగా శస్త్ర చికిత్సలు

## – అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి** పలు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వైద్యులను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. కరీంన గర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన 92 ఏళ్ల గొట్టేముక్కల వీర రెడ్డి ఎడమ వైపు తుంటి ఎముక ఫ్రాక్చర్ తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 12న అడ్మిట్ అయ్యారని, ఎక్కువ వయస్సు, రెండు కిడ్నీ లు సరిగా పని చేయకపోవడం, గుండె పని తీరు సామర్థ్యము సగం మాత్రేమే ఉండటం, కిడ్నీల పనితీరు తక్కువగా ఉండటంతో ఇతని ఇద్దరు కొడుకుల సమ్మతితో క్లినికల్ కార్డిలోజిస్ట్ తో 2 డి ఎకో పరీక్షలు, ఇతర రక్త పరీక్షలు నిర్వహించి డా కే. శ్రీనివాస్ రెడ్డి, డా. కృష్ణవేణి, డా. భవాని, డా. రామం, డా. కె. శ్రీధర్, సూపరింటెండెంట్ పర్యవేక్షణలో 22న శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. అలాగే సుల్తానాబాద్ పట్టణంలోని దుర్గా నగర్ కు చెందిన 32 ఏళ్ల ఆసియా తబస్సుము షైక్ తీవ్రమైన కడుపు నొప్పితో ప్రైవేట్ ఆసుపత్రిలో సంప్రదించగా కడుపులో గర్భ సంచి పక్కన వున్నా ట్యూబ్ లో గర్భము ఏర్పడిందని చెప్పారని, తరువాత అది పగిలిపోయి తీవ్ర రక్త స్రావముతో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సంప్రదించారు. డ్యూటీలో ఉన్న డాక్టర్లు ప్రియాంక, రామం, శ్రీధర్, సూపరింటెండెంట్ సకాలంలో స్పందించి సదరు మహిళాకు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించి పేషెంట్ కి కౌన్సెలింగ్ ఇచ్చి, రక్తాన్ని ఏర్పాటు చేసి 22 న క్రిటికల్ శస్త్ర చికిత్స నిర్వహించి మహిళా ప్రాణాలు కాపాడారని తెలిపారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో, ఎం సి హెచ్ లో ఆధునిక వైద్యం అందుబా టులోకి వచ్చిందన్నారు. ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని, కష్టతర మైన శస్త్ర చికిత్సలను సైతం విజయవంతంగా నిర్వహిస్తు న్నామని, దీనిని ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఏపీలో పదోతరగతి ఫలితాలు విడుదల

విజయవాడ ఏపీలో బుధవారం పదో తరగతి ఫలితాలను విడుదల చేసారు. 81.14శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 93.90శాతం ఉత్తీర్ణతతో మొదటిస్థానంలో అల్లూరి మన్యం జిల్లా నిలిచింది. 1680 పాఠశాలలు వంద శాతం ఫలితాలు సాధించాయి. 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 4,98,585 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

# వేసవి కాలంలో తల్లితండ్రులు

# మీ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి

## – వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి






**గోదావరిఖని** వేసవి కాలంలో తల్లిదండ్రులు మీ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి. పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉండాలి. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదం జరగకుండా ముందస్తుగానే జాగ్రత్తలు పాటించడం మంచిదని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తల్లితండ్రులకు సూచించారు. బుధవారం నుండి పాఠశాలలకు వేసవి సెలవులు సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ హెడ్ మాస్టర్ మల్లేశం గారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశం లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పలు సూచనలు జాగ్రత్తగా తెలియజేయడం జరిగింది. పిల్లలను బావుల్లో, అలాగే చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించకండి..అవసరమైతే ఈత నేర్పించాలి అంటే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లండి. మైనర్ పిల్లలకు మోటార్‌సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. వారికి తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్త తీసుకోండి. మొబైల్ ఫోన్‌లు, ట్యాబ్‌లు వారి చేతికి ఇవ్వకండి. సోషల్ మీడియా వాడకం వలన ప్రమాదం లో పడే అవకాశం ఉంది. తెలియని వారు పంపిన మెసేజ్ లు, ఫోన్ కాల్స్, లింక్ లు ఓపెన్ చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే అవకాశం ఉందన్నారు.స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. చేడు స్నేహితుల వలన చేడు అలవాట్ల కు బానిసలుగా మారి భవిష్యత్తు జీవితాలు నాశనం చేసుకొనే అవకాశం ఉందన్నారు. మధ్యాహ్న సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించకండి. ఉదయం మరియు సాయంత్రం వేళల్లో మాత్రమే ఆడుకోవడానికి వారికి అనుమతినివ్వండి. ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంప్రదాయాలను నేర్పించాలి. సంప్రదాయ పనులు గురించి వారికి చెప్పాలి. ఇలా పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటించినట్లయితే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి. సంప్రదాయ పనులు చెప్పాలి. పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటిస్తే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి అని సీఐ ఇంద్రసేనారెడ్డి తల్లితండ్రులకు సూచించారు.ఈ సమావేశం లో స్కూల్ టీచర్స్, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని

# దర్శించుకున్న ఈటల రాజేందర్

**హైదరాబాద్** ఎంపి ఈటల రాజేందర్ బుధవారం ఉదయం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మావారిని దర్శించుకున్నారు. కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి పై ఎంపి ఈటల మాట్లాడారు. ఈటల మాట్లాడుతూ 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్ము కాశ్మీర్ భారత్ లో భాగమేనని మోడీ చాటి చెప్పారు. కాశ్మీర్ లో ప్రకృతి సంపదతో పర్యాటకం తిరిగి ప్రారంభమైంది. అలాంటి చోట ఉగ్రమూకలు దాడి చేయడం అమానుష చర్య. భారత సహనాన్ని పరీక్షిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు. భారత ప్రజల గుండెలను ఈ ఘటన గాయపరిచింది. ఆవేశంతో రగిలిపోతున్నారు. బాధితులు చిందించిన రక్తం వృథా పోదు. తప్పకుండా భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు.

## విజయవాడ నగరంలో సందడి చేసిన

# సారంగపాణి చిత్ర యూనిట్

**విజయవాడ** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న కనకదుర్గమ్మను సారంగపాణి జాతకం చిత్ర యూనిట్ దర్శించుకున్నారు. అమ్మవారిని హీరో ప్రియదర్శి, హీరోయిన్ రూప కోడవాయుర్, చిత్ర దర్శకుడు ఇంద్రకంటి మోహనకృష్ణ, నిర్మాత శివలింగ కృష్ణ ప్రసాద్ దర్శించుకున్నారు. వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దుర్గమ్మ దర్శనం అనంతరం అమ్మవారి చిత్రపటం ,ప్రసాదాన్ని దేవస్థానం వేద పండితులు అందజేసారు. సారంగపాణి జాతకం చిత్రం విజయవంతం కావాలని దుర్గమ్మ ను వేడుకున్నారు.

# ఉగ్రదాడిలో విశాఖ వాసి మృతి



**విశాఖపట్నం** జమ్మూకశ్మీర్, అనంతనాగ్ జిల్లాలోని పహెల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి లో విశాఖ వాసి చంద్ర మౌళి రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి మృతి చెందారు. హఠాత్తుగా దాడికి తెగబడ్డ ఉగ్రవాదులను చూసి పారిపోతున్న అతనిని వెంటాడి మరీ కాల్చి చంపారు. తనను చంపొద్దని వేడుకున్నా ఉగ్రవాదులు కనికరించలేదు. విశాఖ నుంచి ఈ నెల 18న జమ్ము కాశ్మీర్కు ఆరుగురు వెళ్లారు. చంద్రమౌళి ఆయన సతీమణి నాగమణితో పాటు మరో ఇద్దరు దంపతులు వెళ్లారు. చంద్రమౌళి మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి అయింది. ఆయన మృతదేహాన్ని ఎయిర్ లిఫ్టింగ్ ద్వారా విశాఖకు తరలించారు. దీంతో చంద్రమౌళి కుటుంబ సభ్యుల్లో విషాదం అలముకుంది.

# పహల్గామ్ దాడి.. ఖండించిన ప్రపంచ దేశాలు

**న్యూఢిల్లీ** పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రపంచ దేశాలు మండిపడ్డాయి. ఈ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వివిధ దేశాల నాయకులు ఎక్స్ లో పోస్టులు పెట్టారు. దాడిలో నష్టపోయిన వారి ఆలోచనలు నా మదిలో మెదులుతున్నాయని యూకే ప్రధాన మంత్రి కేయర్ స్టామర్ తెలిపారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జర్మన్ ఛాన్సర్ అన్నారు. ఈ సమయంలో యూరప్ మీతో ఉంటుందని ఈయూ కమిషన్ ఛైర్మన్ ఉర్సులా వాన్ డి లెయెన్ ఎక్స్ లో తెలిపారు. వీరితో పాటు ప్రపంచవ్యాప్తంగా ఈ దాడిపై నిరసనలు వ్యక్తమయ్యాయి.

## 10వ తరగతి ఫలితాలలో మెరిసిన మద్దికేర కస్తూరిబా పాఠశాల విద్యా కుసుమాలు



**మద్దికేర:** మండల కేంద్రమైన మద్దికేర లో గల కస్తూరిబా పాఠశాల యందు బుధవారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాలలో సత్తా చాటారు.ఈ సందర్భంగా మద్దికేర కస్తూరిబా పాఠశాల ఎస్.ఓ జ్యోతి రెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలలో 36 మంది విద్యార్థులకు గాను 30 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని,పదవ తరగతి ఫలితాలలో శాలిని అనే విద్యార్థి 600 మార్కులకు గాను 560 మార్కులు సాధించి మొదటి స్థానాన్ని సాధించిందని ఆమె తెలియజేశారు.అదేవిధంగా భారతి 535,మైత్రి 531 మార్కులతో రెండు మూడు స్థానాలను సాధించారని ఎస్.ఓ జ్యోతి రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్.ఓ జ్యోతి రెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,బోధన సిబ్బందికు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజల మన్ననలు పొందేలా

# విధులు నిర్వహించాలి

**జయశంకర్ భూపాలపల్లి** విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.బుధవారం ఐడిఓసి. కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ పరిధిలో విధులు నిర్భహిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి మీరు ప్రభుత్వంలో భాగస్వాములని విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దని, సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని అదే ఉద్యోగి జీవితానికి ఆశీర్వాదమని అన్నారు. నియామక పత్రాలు తీసుకున్న వారిలో ఎం. రమేష్ ను మండల ప్రజా పరిషత్ కార్యాలయము, మహాదేవపూర్. డి. శ్రీవాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయము, చిట్యాలకు కేటాయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఒ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎల్. విజయ లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

## మే 25 వరకు రాజీవ్ యువ వికాసం

# విచారణ పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి** రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు విచారణ ప్రక్రియ మే 25వ తేది వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు విచారణ ప్రక్రియ, మండలస్థాయిలో విచారణ టీముల ఏర్పాటుపై ఎల్డిఎం, డిఆర్డీఏ, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు, ఎంపిడివోలు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకానికి ఎస్సిలు 6711 మంది, ఎస్టీలు 2333 మంది, బిసిలు 11225 మంది, ఈబిసిలు 401 మంది, మైనార్టీలు 749 మంది, క్రిస్టియన్లు 9 మంది దరఖాస్తులు చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో విచారణ చేయుటకు ఎంపిడిఓ, మండల ప్రత్యేక అధికారి, బ్యాంక్ మేనేజర్లు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబిసి అధికారులు, డిఆర్డీఏ సిబ్బందితో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం యూనిట్లు ఏర్పాటు చేయు లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలని సూచించారు. లబ్ధిదారుల విచారణ ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని, ఎలాంటి పొరపాట్లు కు తావులేకుండా జరగాలని సూచించారు. మండల స్థాయి విచారణ తదుపరి జిల్లా కమిటీ పరిశీలన చేస్తుందని, తుది జాభితా ఆయా కార్పోరేషన్స్ కు పంపనున్నట్లు తెలిపారు. యూనిట్లు ఏర్పాటును బట్టి ఎంపిక చేసిన లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్, ఆన్లైన్ ద్వారా వచ్చిన అన్ని దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, ఎల్డిఎం తిరుపతి, బిసి, ఎస్సి, ఎస్టీ శాఖల సంక్షేమ అధికారులు శైలజ, వెంకటేశ్వర్లు, పోశం, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపిడిఓలు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్లపై చర్యలేవి

**- మౌలిక సదుపాయాల కల్పణలో విఫలమైన అధికారులు**

- కట్టలు నిర్మించి రోడ్ల ఆక్రమణలపై పట్టని మున్సిఫల్ కార్పోరేషన్ అధికార యంత్రాంగం
- ఇంటింటికి స్పీడు బ్రేకర్ల నిర్మాణానికి అనుమతులిచ్చారా - ముఖ్యమంత్రికి కాలనీ ప్రజల గోడు
- అటకెక్కిన రోడ్డు నిబంధనలు - ప్రజా సమస్యలపై స్పందనలేని కమీషనర్







**బడంగ్ పేట్ ( ప్రశ్న న్యూస్)** బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని 31 వార్డులోని శ్రీసాయిబాలాజీ హెూమ్స్ పేస్ 1. పేస్ 2లో నిబంధనలను ఉల్లంఘించి ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు కాలనీ వాసులకు ప్రాణ సంకటంగా పరిణమించాయి.శ్రీసాయి బాలాజీ హెూమ్స్ లోని ప్రధాన రోడ్లు 1, 2, 3 లపై నిబంధనలకు నీళ్ళోదిలి ఇష్టానుసారం ఇంటింటికి స్పీడ్ బ్రేకర్ల పేరుతో రోడ్లపై ఆనకట్టలను ఏర్పాటు చేసుకోవడంతో వాహనదారులకు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ముప్పుగా మారింది. అలాగే రోడ్లపై సిమెంట్ కంకర ఉపయోగించి ఆనకట్టల్ల నిర్మించిన స్పీడ్ బ్రేకర్ల వల్ల వాహణదారులు, ప్రమాదాలబారిన పడడమే కాక వెన్నుపూస సంబంధమైన సమస్యలతో సతమతమవుచున్నారు. అలాగే వాహనాల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారింది దీనిపై ఎన్నోసార్లు తమ గోడును కార్పోరేషన్ కమీషనర్ కు విన్నవించినను స్పదన లేదని, మా వినతులు అరణ్యరోధనగానే మిగిలాయని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రోడ్లపై ప్రతి ఇంటి ముందు ఇటుకలు, సిమెంట్, కంకర ఉపయోగించి పకడ్బందిగా కట్టలు కట్టుకొని రోడ్డు ఆక్రమణలకు పాల్పడుతుండడం వల్ల పై నుండి వచ్చే నీరు నిలిచిపోవడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారుతుంది. అలాగే కాలనీలో విద్యుత్ లైన్లు ఉన్న వైపు ఏపుగా పెరిగిన వృక్షాలు ప్రమాధం మారినను వాటి కొమ్మలను తొలగించడంలో కార్పోరేషన్ అధికారులు మీనవేషాలు లెక్కిస్తున్నారు. ముక్కుపిండి ట్యాక్సులు వసూలు చేయడంపై ఉన్న శ్రద్ధ ప్రజల అవసరాలను తీర్చడంలో చూపడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిద్రమత్తులో మునిగి తేలుతున్న కార్పోరేషన్ కమీషనర్ తో పాటు అధికారుల నిర్లక్ష్య వైకరిపై చర్యలు తీసుకొని కాలనీ రోడ్లపై నిబంధనలకు వ్యతిరేకంగా వేసిన కట్టలను తోలగించి విద్యుత్ లైన్లు ఉన్నవైపు ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి కాలనీలో పారిశుద్ధ కార్యక్రమాలు సజావుగా సాగేలా సంబంధిత అధికారులను అధేశించాలని కాలనీ ప్రజలు కోరుచున్నరు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో

# ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

**- ఉగ్రమూకల దాడులను ఖండించిన బద్వేలు నియోజకవర్గ కూటమి నేత మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు** జమ్ముకాశ్మీర్ పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని బద్వేలు నియోజకవర్గ కూటమి నేత మంచూరు సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ,ఈ దుశ్చర్య సంఘటనపైగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.సామాన్యులను,మిలట్రీ అధికారులను, సైన్యాన్ని, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు. దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి కొంతమంది విచ్ఛిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతుల కుటుంబాలకు తమ సంతాపం తెలిపారు.ఈ దాడిలో క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూర్యనారాయణ రెడ్డి కోరారు

## వినాయక స్వామి కుంబాభిషేక మహోత్సవంలో

# బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి



**బద్వేలు** బద్వేలు టౌన్ శ్రీ వాసవి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణం నందు శ్రీశ్రీశ్రీ కార్యసిద్ధి వినాయక స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ, శిఖర కలశ ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ వారితోపాటు మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి యద్దారెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా డిస్ట్రిక్ట్ సెక్రటరీ తోట నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు పార్టీ నాయకులు ఆలయం కమిటీ సభ్యులు, మహిళలు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, పూలమాలలతో వేద పండితులు ఆశీర్వదించి ప్రత్యేక పూజలు నిర్వహించారు

## ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్డి ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించాలి: కొత్తపల్లి తిరుపతి



ఓయూ(ప్రశ్న న్యూస్) ఏప్రిల్ 25,26,26 తేదీలో జరిగే ఉస్మానియా యూనివర్సిటీ 2025 పీహెచ్డీ ప్రవేశ పరీక్ష పారదర్శకంగా నిర్వహించాలని ఉస్మానియా యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డికి ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి వినతిపత్రం ఇచ్చారు. పీహెచ్డీ ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ ప్రెసిడెంట్ చరణ్, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రెసిడెంట్ ఉమేష్, సెక్రెటరీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలి

**యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్**

**పహిల్గాం ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి**




కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) దేశంలో ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పహిల్గమ్ ఘటనలో అమాయకులైన పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. దేశంలో అలజడి సృష్టించడానికి మతవిద్వేషాలు రగిలించడానికి ఉగ్రవాదులు చేసిన ఈ ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో ఫలించబోదని దేశంలో ప్రజలు అందరూ ఈ సంఘటనతో ఐక్యం అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు బలిగొంటున్న ఉగ్రవాదులను ఈ దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉగ్రవాదులు ప్రవేశించకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంలో విఫలమైందని, ఈ ఘటన ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వ నిఘా లోపమన్న ఆయన మృతి చెందిన పర్యాటకుల ఆత్మ శాంతి కోసం మౌనం పాటించారు. అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. 370 ఆర్టికల్ కాశ్మీర్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని భారత్ ను విచ్చిన్నం చేయడానికి పక్క దేశాలు ఎన్నో కుట్రలు పన్నుతున్నాయని వీటి నుండి దేశాన్ని కాపాడుకొని ప్రజలను సురక్షితంగా కాపాడాలన్న కృత నిశ్చయం కేంద్ర ప్రభుత్వం వద్ద ఉండాలన్నారు. నిఘా వ్యవస్థ నిద్ర వస్తలో ఉండకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రానిదే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాది జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ తో పాటుగా అశ్వరావుపేట నియోజవర్గ అధ్యక్షుడు గుంపుల రవితేజ, చంద్రుగొండ మండల అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి వసీం, ఇమ్రాన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గులాం మతిన్, కసనబోయిన రామ్మూర్తి, తాటి పవన్, పల్లి ప్రణయ్ మరియు మండల అధ్యక్షులు కాక రమేష్, మౌనిష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై

# ప్రజలకున్న సందేహాల నివృత్తికి కృషి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం
- ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు - మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక
- మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**మంథని** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తిస్థాయిలో నీ వృత్తి చేస్తున్నామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం మంథని మండలంలోని నాగారం గ్రామంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఒటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , మంథని తహసిల్దార్ కుమార స్వామి, శశి భూషణ్ కాచే, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు, ఆయిలి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముసుకుల సురేందర్ రెడ్డి, బూడిద మల్లేష్, సాదుల శ్రీకాంత్, పెంద్రు రమా సురేష్ రెడ్డి,మూల సరోజన రెడ్డి, తోకల మల్లేష్ రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి అక్రమ వసూళ్లకు హద్దు లేదా

**- గ్రానైట్ యజమాని కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేయడమేనా**

**హుజురాబాద్ :** హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లో 26 మంది ఉగ్ర దాడుల్లో చనిపోవడం భాదకరం మనీష్ రంజన్,వినయ్ రంగల్ కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. తధానంతరం హుజురాబాద్ శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి పై గ్రానైట్ వ్యాపారస్తుల కుటుంబం సుబేదారి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. గుండె?డ్,వంగపల్లి గ్రామాల శివారులో గల ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి అరాచకాలు తారా స్థాయికి చేరాయి అన్నారు. ఏ రకంగా ఇబ్బంది పెడితే గ్రానైట్ వ్యాపారి మనోజ్ రెడ్డి భార్య సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందో ప్రజలకు అర్థం అవుతుంది. గతంలో ఏమ్మెల్సిగా ఉన్నప్పటి నుండి ఇదే ప్రవర్తన కొనసాగిస్తున్నారు. హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అంటేనే ప్రజలు అసహ్యించుకునే స్థాయికి కౌశిక్ రెడ్డి తీసుకొచ్చాడు. సంచలనం కావాలని ఇతను చేసే పనులకు హుజురాబాద్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బాధిత కుటుంబానికి స్పష్టంగా వారికి వచ్చిన మెసేజ్ లు కాల్స్ చూపెట్టి ఫోన్ చేశారని ఒప్పుకొని దొరికిపోయారు. డబ్బులు ఇవ్వమని బూతులతో,ఇంట్లో చుట్టాలు ఉన్నారని చెప్పిన కూడా వినకుండా ఇష్టం వచ్చినట్లు తిట్టారనీ సదరు మహి చెబుతున్నారు. వ్యాపారి పట్ల ఇలాంటి వైఖరి తప్పు ఎంత భాదపడితే కేసు పెడతారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే ఎమ్మెల్సీగా డబ్బులు తీసుకున్నాడు. గుమ్మడి కాయ దొంగలు ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు కౌశిక్ రెడ్డి ప్రవర్తన ఉందన్నారు. గుండెడు గ్రామస్తులు,టీఆర్ఎస్ నాయకులు వారి పార్టీ వ్యక్తులు పోయి కమలాపూర్ లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. 10 లక్షలు దాతగా ఇచ్చిన వ్యక్తి పై ఎవరైనా కేసు నమోదు చేస్తారా 7ఏళ్ళ క్రితమే వారికి డబ్బులు ముట్టజెప్పారనీ ఒప్పుకున్నారు. కౌశిక్ రెడ్డి వ్యాపారికి ఫోన్ చేసింది నిజమే అది వారే ఒప్పుకున్నారు. 27 తారీఖు జరిగే రజతోత్సవ సభ కోసం ఇదంతా చేస్తున్నారా? కౌశిక్ రెడ్డి కేటిఆర్ బినామీగా వ్యవహరిస్తున్నారు. రావణాసురుడులాగా ప్రవర్తిస్తున్నాడు. 10 ఏళ్లు దోచుకొని తిన్నారు.అది చాలక మళ్ళీ జనాలపై దోపిడీకి దిగారు. ఇలాంటి ఎంఎల్ఏలు బీఆర్ఎస్ పార్టీలో ఎంత మంది ఉన్నారో?కేసు తప్పుదోవ పట్టుంచుకునేందుకు కొత్త నాటకాలు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రావు, కేటీఆర్,హరీష్ రావు ఈ ఎంఎల్ఏ విషయంలో మీ వైఖరి స్పష్టం చేయాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము డిమాండ్ చేస్తున్నాం,ఈ వైఖరిపై స్పందించాలి. మహిళా గవర్నర్ విషయంలో జర్నలిస్టు విషయంలో,ముదిరాజ్ కులాన్ని దుషించిన విషయంలో,డ్రైవర్ విషయంలో,సహచర ఎంఎల్ఏ విషయంలో,ఇప్పుడు ఒక వ్యాపారి విషయంలో ఇలా ఎన్ని అరాచకాలు చేస్తున్నా, ఇప్పటికీ మీరు స్పందించకపోతే దాని అర్థం ఏంటో తెలియజేయాలి. మీరు సమాధానం చెప్పకపోతే కౌశిక్ రెడ్డి వ్యవహార శైలిని సమర్ధిస్తున్నట్లె అని ప్రజలకుఅర్థం అవుతుంది. కౌశిక్ రెడ్డి రాజీనామా చేసి హుజురాబాద్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. హైదరాబాద్ లో గొప్పలు చెప్పే కేటిఆర్, కౌశిక్ రెడ్డి రాజీనామా తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో డిపాజిట్ వస్తే దేని కైనా సిద్ధం అన్నారు .హుజురాబాద్ నుండే బి ఆర్ ఎస్ పతనం మొదలు కాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం లోని కాంగ్రెస్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు తో పాటు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిపై వేములవాడ యూత్ కాంగ్రెస్ నిరసన

- నంది చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళి
- నిందితులను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం బైసరన్ మైదానంలో మంగళవారం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. ఈ దాడిలో అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ తీవ్రంగా ఖండించారు.ఈ దాడికి నిరసనగా బుధవారం సాయంత్రం వేములవాడ పట్టణంలోని నంది కమాన్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మృతులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ,"అమాయక ప్రజలపై జరిగిన దాడిని తట్టుకోలేం. ఇది క్షమించరాని నేరం. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల ప్రాణాలను కాపాడడంలో పూర్తిగా విఫలమైంది. ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని బహిరంగ ప్రదేశాల్లో ఉరితీయాలి" అని డిమాండ్ చేశారు.

### భారత్ శాంతి ప్రియ దేశం

ఇలాంటి దాడులతో మన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు. విదేశీ శక్తులు దేశాన్ని అస్తవ్యస్తం చేయాలనే కుట్రల్లో భాగంగానే ఇలాంటి దుశ్చర్యలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. ఉగ్రవాదులను గుర్తించి తక్షణమే నిర్మూలించాలి" అని నవీన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ నాగ మురళి,వేములవాడ టౌన్ ఉపాధ్యక్షులు బొమ్మ తిరుపతి,ఇర్ఫాన్,సునీల్, స్తంభంపల్లి సత్యం,సందెల శశి, పసుల అశోక్, ఎబినేచర్, షఫీ, వంశీ, అజయ్, జాన్, సన్నీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్



## అధ్యక్షుడిగా రాచర్ల శ్రీనివాస్ ఏకగ్రీవం

వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన రాచర్ల శ్రీనివాస్ వేములవాడ అయ్యప్ప అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనను ఎన్నిక చేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిల్లి శ్రీనివాస్, పాత గిరి, నేరెల్ల రాజు, తోట రాజు, కొమురవెల్లి మునీష్, బొడిగె దీపక్, దూలం సంపత్, తమ్మిశెట్టి అర్జున్, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## చల్మెడ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అల్పాహారం పంపిణీ

వేములవాడ,(ప్రశ్న న్యూస్) బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హింగే కుమార్ వేములవాడ రాజన్న ఆలయం ఎదుట పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హింగే కుమార్ మాట్లాడుతూ, "మా ప్రియతమ నాయకులు చల్మెడ పుట్టినరోజును ప్రజాప్రయోజన కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని,నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ, వేములవాడ నియోజకవర్గం అభివృద్ధికి పాటు పడడంలో భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్



పార్టీ నాయకులు రామతీర్థపు రాజు,మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ గిరిజన బాలికల గురుకులంలో ఉచిత మోటివేషన్ తరగతులు

వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ (%×జ×%) సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి %×జ×% రీజినల్ ప్రెసిడెంట్ కుతాడి తిరుపతి, రీజినల్ డైరెక్టర్ ఆవుల సుధాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కుతాడి తిరుపతి మాట్లాడుతూ, "వేసవి సెలవులు విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవడానికి, కొత్త విషయాలు నేర్చుకోవడానికి గొప్ప అవకాశం. అయితే ఈ కాలాన్ని వృథా చేయకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. మన ఆలోచనలు మన చర్యలను ప్రభావితం చేస్తాయి కాబట్టి, మంచిగా ఆలోచించడం అవసరం," అని తెలిపారు.అలాగే, "ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని,

# అక్రమ నల్లా కనెక్షన్లపై చర్యలుండవా.?

**సినర్జీ హెూమ్స్ కాలనీలో దారుణ పరిస్థితి - నిద్రమత్తులో జోగుతున్న మున్సిఫల్ అధికారులు**

- అధికారుల కనుసన్నల్లో అక్రమ కనెక్షన్లు - అమలుకు నోచుకోని చర్యలు
- ప్రకటనలకే పరిమితమవుచున్న అధికారుల ఆదేశాలు
- గత పాలనలో కుధేలైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కపెట్టేందుకు తంటాలు పడుతున్న ప్రభుత్వానికి సహకరించని అధికారులు
- వేసవి నేపద్యంలో నీటి చౌర్యాన్ని అరికట్టి అక్రమ నల్లా కనెక్షన్లపై చర్యలు తీసుకొని మున్సిపాలిటీ ఆధాయం పెంచాలి.
- అక్రమ కనెక్షన్లతో నీటి చౌర్యానికి పాల్పతుచున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- కాలం చెల్లిన పైపుల స్థానంలో కొత్త పైపుల ద్వార నీటి సరఫరా చేయాలి.
- నీటి చౌర్యంపై మున్సిఫల్ ఆధాయానికి భారీగండి



**తుర్కయాంజాల్ (ప్రశ్నాన్యూస్)** తుర్కయాంజాల్ మున్సిపాలిటి పరిధిలోని సినర్జీ హెూమ్స్ కాలనీలో అక్రమ నల్లా కనెక్షన్‌లు కలకలం రేపుతున్నాయి. అక్రమ కనెక్షన్ల మూలంగా కాలనీలో బారీగా నీటిచౌర్యం జరుగుతుండడం వల్ల సక్రమమైన కనెక్షన్లు ఉన్నవారికి నీటి సమస్యలు ఎదురవుచున్నాయని కాలనీవాసులు విచారం వ్యక్తె చేసారు. సినర్జీ హెూమ్స్ కాలనీలో దాదాపు 70 శాతం అక్రమ నల్లా (కుళాయి) కనెక్షన్‌లతో నీటి చౌర్యాని పాల్పడుతున్నారని, దీంతో మున్సిపల్ ఆధాయానికి బారీ గండి పడుతుందని ప్రజలు తెలిపారు. ఈ అక్రమ నల్లాల కనెక్షన్లన్ని అధికారుల కనుసన్నల్లో జరుగుచున్న వ్యవహారమేనని కొందరు అధికారులతో కుమ్మక్కై అక్రమ కనెక్షన్లతో నీటి చౌర్యానికి పాల్పడుతు మున్సిపాలిటి ఆధాయానికి భారీగా గండికొడుతున్నారు. మున్సిపాలిటి అధికారుల అండదండలతో అక్రమ నల్లా (కుళాయి) కనెక్షన్లు పొందుతుండగా ఇవి మున్సిపాలిటీలో నమోదు కాకపోవడం గమనార్హం. మున్సిపాలిటి నల్లా కనెక్షన్ పొందాలంటే నివాసానికి సంబందించిన ప్లాన్ తోపాటు నిర్ధేశించిన డబ్బును డిడి రూపంలో చెల్లించాల్సి ఉంది ఆ తర్వాత మున్సిఫల్ అధికారులు క్షేత్రస్థాయిలో సమీక్షించుకొను అనుమతులతో పాటు నల్లాను ఏర్పాటు చేసి నిబందనల ప్రకారం దానికి మీటర్ బిగించి నీటి వాడకంపై నెలనెల బిల్లులు వసూలు చేస్తుంటారు. కాని మున్సిఫల్ అధికారులను సంతృప్తి పరిస్తే చాలు అన్ని తామై దొడ్డిదారిన నల్లా కనెక్షన్లు ఇస్తున్నారని సమాచారం. సినర్జీ హెూమ్స్ కాలనీలో దాదాపు 125 ఇండ్లతో పాటు 3 అపార్ట్ మెంట్లు ఉన్నాయని, వీటిలో దాదాపు 70 శాతం వరకు అక్రమ కనెక్షన్లేనని, దీనిపై తాము ఎన్నోసార్లు



మున్సిపాలిటీ అధికారులకు పిర్యాదు చేసినను వారి నుండి ఎలాంటి స్పందన లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నల్లా కనెక్షన్ల వల్ల నీటి వినియోగదారులే కాకుండా ప్రతి నెల మున్సిపాలిటి ఆధాయానికి భారీగా గండిపడుతుండడం గమనార్హం. మునిసిపాలిటీలో అక్రమ నల్లా కనెక్షన్‌లు ఉంటే చర్యలు తప్పవంటు అధికారులు హెచ్చరికలు జారీచేస్తున్నను అమలులో మాత్రం అడుగుముందుకు పడడం లేదు. గతంలో అక్రమ నల్లా కనెక్షన్లను క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించినను అక్రమంగా నీటి చౌర్యానికి పాల్పడే వారు ముందుకు రాకపోవడం గమనార్హం. అయినను అధికారుల అండదండలతో ఇప్పటికి అక్రమ కనెక్షన్ల పరంపర కొనసాగుతూనే ఉందని విమర్శలు వస్తున్నాయి. గత ప్రభుత్వ పాలనలో అప్పులకుప్పగా మారిన రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టేందుకు పాలకులు తంటాలు పడుతుండగా స్వార్థ ప్రయోజనాలకు కోసం మున్సిపాలిటి ఆధాయానికి గండి కొడుతు అక్రమాలకు పాల్పడుతున్న అధికారుల పనితీరు చర్చనీయాంశంగా మారింది. నిబందనల ప్రకారం మున్సిపాలిటీకి నిర్ధేశించిన రుసుము చెల్లించి ఇంటి ప్లాన్ ప్రకారం నల్లా కనెక్షన్ తీసుకోవాలి. మునిసిపాలిటీ అనుమతితో పన్ను చెల్లించే ఇళ్లకు మాత్రమే కనెక్షన్‌లు మంజూరు చేస్తారు. కానీ సినర్జీ హెూమ్స్ కాలనీలో దొడ్డిదారిన ఇచ్చిన నల్లా కనెక్షన్ల ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి.

### మంచినీటికి ఇబ్బంది

వేసవి కాలం నేపద్యంలో ఉన్న కనెక్షన్‌లకే సమృద్ధిగా మంచినీరు సరఫరా చేయలేకపోతున్న పరిస్థితులు ఏర్పడుచున్నాయి. దానికి తోడు అక్రమ కనెక్షన్ల మూలంగా నీటి చౌర్యం పెరిగిపోవడం,అక్రమ కనెక్షన్లను గుర్తించి వారిపై చర్యలకు అధికారులు చోరవ చూపకపోవడంతో అక్రమ నీటి వినియోగం పెరిగి ప్రభుత్వ ఆధాయానికి గండి పడుతుంది. దీనిపై సంబందిత అధికారులకు ఎన్నోసార్లు పిర్యాదు చేసినను వారి నుండి స్పందన లేదు. ఈ సమస్య ఇలాగే కొనసాగితే అనధికార కనెక్షన్‌లు అధికమైతే మంచినీటికి ఇబ్బందులు తలెత్తనున్నాయి.

### లీకేజీలతో వృధా

అక్రమ కనెక్షన్లతో భారీగా నీటి చౌర్యాని పాల్పడుతుండగా దానికి తోడు పైపులు పగలడంతో త్రాగునీరు వృధా అవుతుంది. సినర్జీ హెూమ్స్ కాలనీలో గత 10 -15 సంవత్సరాల క్రితం మంచినీటి సరఫర కోసం వేసిన పైపుల నుండే నీటి సరఫర చేస్తుండడం గమనార్హం. ఈ నీటి పైపులు గట్టితనాన్ని కోల్పోయి పగిలి పోతుండడం వల్ల త్రాగునీరు వృధా అవుతుందని సమాచారం. వెంటనే సంబందిత మున్సిపాలిటీ, వాటర్ వర్క్స్ అధికారులు స్పందించి ఆక్రమ నల్లా కనెక్షన్లపై స్పెషల్ డ్రైవ్ తో నీటి చౌర్యానికి పాల్పడుచు మున్సిఫాలిటీ ఆధాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుచున్నారు.

# సమాన అవకాశాలు కల్పిస్తే విద్యార్థులు తప్పక రాణిస్తారు : పీఎం సాయి ప్రసాద్

- జడ్పీ పాఠశాలకు కంప్యూటర్లు విరాళం ఇచ్చిన టీం సాయి
- సర్కారు స్కూల్ పిల్లలకు సమాన అవకాశాలు
- టీం సాయి సహకారంతో ఆధునిక డిజిటల్ తరగతులకు శ్రీకారం







అల్వాల్ ( ప్రశ్న న్యూస్ ) టీం సాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'శిక్షాపాత్ర' ప్రాజెక్టులో భాగంగా 133 డివిజన్, మాచబొల్లారంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కు కంప్యూటర్లు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ జాతీయ కోశాధికారి, టీం సాయి ఫౌండేషన్ ఫౌండర్ మెంబర్ పీఎం సాయి ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడిన పీఎం సాయి ప్రసాద్ , ప్రస్తుతం బ్యాంక్ వ్యవస్థ మొదలు విద్య వ్యవస్థ వరకు వరకు అంతా డిజిటల్ యుగం నడుస్తోందని , అందుకే తరగతి గదుల్లో ప్రభుత్వ పిల్లలకు డిజిటల్ లిటరసీ ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగానే ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యార్థం కంప్యూటర్లను వారికి అందుబాటులోకి తెచ్చామని ఆయన స్పష్టం చేశారు. కేవలం మౌలిక సదుపాయాల కల్పన కోసం మాత్రమే కాదు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించడమే దీని అసలు లక్ష్యం అని చెప్పుకొచ్చారు. డిజిటల్ పరికరాలు, వనరులు అందుబాటులోకి వచ్చాక డిజిటల్ ఎడ్యుకేషన్, టెక్నాలజీతో కూడిన విద్యను

## రెవిన్యూ అధికారులపై అవినీతి ఆరోపణలు

**మధ్యవర్తులు వ్యవహరిస్తున్న కొందరు విలేఖరులు**



భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికారులపై అవినీతి ఆరోపణలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. నిత్యం ఏసీబీ దాడులు జరుగుతున్న అధికారుల్లో మాత్రం కొంచం కూడా మార్పు కనిపించడం లేదు. వీరికి అండగా కొందరు వార్తలు రాయడం చేతగాని విలేఖరులు మధ్యవర్తిగా మారి అధికారులకు లంచాలు ముట్టచెబుతూ పాత్రికేయ వృత్తికే కళంకంగా మారుతున్నారు. రెండు రోజుల క్రితం మణుగూరులో ఇదే తరహా వ్యవహారంలో ఏసీబీ దాడుల్లో పట్టుబడ్డారు. ఇప్పుడు ఇదే విధంగా జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న సుజాతనగర్ మండలంలో రెవెన్యూ లీలలు బయట పడుతున్నాయి. టైటిల్ క్లియర్ గా లేని భూములను, కుటుంబ గొడవల వల్ల పాసు పుస్తకాలు పెండింగ్ లో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్ల జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా వ్యవహరిస్తున్న ఓ విలేఖరి రెవెన్యూ ఆఫీసులో పనులు చేపిస్తానంటు లిటికేషన్ లో ఉన్న భూ వివరాలతో రెవెన్యూ ఆఫీసులో మకాం వేసినట్లు చర్చ జరుగుతుంది.

**నేను చెప్పిందే వేదం**

సీనియర్ విలేకరిని నేనేం చేసిన ఎవ్వరు పట్టించుకోరు మీకేం భయం అక్కర్లేదంటూ సదరు విలేకరి తహసీల్దార్ కార్యాలయంలో అధికారులను గుప్పెట్లో పెట్టుకుని లాబీయింగ్ చేస్తున్నట్టు కార్యాలయ సిబ్బందే బాహటంగా చెపుతున్నారు.

## ఆలయంలలో దొంగతనాలు కేసు లో జగిత్యాల కోర్టు తీర్పు

- నిందితుడికి 4నెలల 11 రోజుల జైలు శిక్ష, 400 రూపాయల జరిమానా




జగిత్యాల జిల్లా బ్యూరో(ప్రశ్న న్యూస్)జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలపల్లి,జాబితాపూర్ గ్రామాల్లో గల కొత్త రాజరాజేశ్వర స్వామి, లలిత పరమేశ్వరి ఆలయంలలో 2024 సంవత్సరం అక్టోబర్ నెలలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి ఆలయానికి సంబంధించిన నగలు ఇతర వస్తువులు దొంగలించారు అని ఆలయ పూజారులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది, కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన జగిత్యాల రూరల్ ఎస్.ఐ సధాకర్ తన సిబ్బందితో కలిసి దొంగతనాలు చేసిన నిందితుడు వడ్లూరి నాగరాజు, వయస్సు 32 సంవత్సరాలు,తాటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరచడం జరిగింది.కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ సాక్షులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.రజిని తమ వాదన వినిపించగా, నేరం రుజువు కావడంతో నిందితుడికి 4 నెలల, 11 రోజులు జైలు శిక్ష, మరియు 400 రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి శ్రీనిజ కొహిర్కర్ తీర్పునిచ్చారు.

# సమ్మర్లో గజగజలాడించే హారర్ థ్రిల్లర్ .. మరో ఓటీటీలో!



హారర్ థ్రిల్లర్ సినిమాలు చూడాలంటే చాలామంది భయపడుతూ ఉంటారు. అయితే భయపడుతూ చూడటంలోనే అసలైన థ్రిల్ ఉందని వాళ్లు భావిస్తూ ఉంటారు. అందువల్లనే గుంపుగా చూసేలా ప్లాన్ చేస్తూ ఉంటారు. అలాంటి ఒక తెలుగు హారర్ థ్రిల్లర్ సినిమా ఇప్పుడు మరో ఓటీటీలోకి అడుగుపెట్టింది. గతంలో 'ఆహా'లో ఉన్న ఈ సినిమా, ఇప్పుడు 'అమెజాన్ ప్రైమ్'లోకి అడుగుపెట్టింది. ఆ సినిమా పేరే 'మసూద'. సాధారణంగా హాలీవుడ్ హారర్ సినిమాలు మాత్రమే ఎక్కువగా భయపెడతాయనే ఒక టాక్ ఉంది. అందుకు కారణం అక్కడి టెక్నాలజీ. అందువలన తెలుగు సినిమాలు పెద్దగా భయపెట్టలేవనే ఒక భావనలో ఉంటారు. అలా అనుకున్న వాళ్లంతా 'ఔరా' అనుకునేలా చేసిన సినిమానే 'మసూద'. రాహుల్ యాదవ్ నక్కా నిర్మించిన ఈ సినిమాకి సాయికిరణ్ దర్శకత్వం వహించాడు. ప్రశాంత్ విహారి సంగీతం ఈ సినిమాకి హైలైట్ గా నిలిచింది. కేవలం 5 కోట్ల బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా 13 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టింది. సాధారణంగా దెయ్యం సినిమాలలో దెయ్యాన్ని భయంకరంగా చూపిస్తూ సగం భయపెట్టేస్తారు. కానీ ఈ సినిమాలో దెయ్యాన్ని చూపించకుండానే భయపెట్టారు. ఒక టీనేజ్ అమ్మాయిని దెయ్యం ఆవహిస్తుంది. ఆ దెయ్యం ఎవరు? దాని ఉద్దేశం ఏమిటి? అనేది కథ. అమెజాన్ ప్రైమ్ ద్వారా ఈ సినిమా మరింత మందికి రీచ్ అయ్యే ఛాన్స్ ఉంది.

## సల్మాన్ ఖాన్ సినిమాలో కాజల్ అగర్వాల్ కు నిరాశ



బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ఇటీవల నటించిన 'సికందర్' చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాలను అందుకుంది. వంద కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు సాధించి, ఇంకా థియేటర్లలో ప్రదర్శితమవుతున్నప్పటికీ... ఈ సినిమా కథనం, స్క్రీన్‌ప్లే పరంగా విమర్శకుల నుంచి పెదవి విరుపులు ఎదుర్కొంది. ఇదిలా ఉండగా, ఈ సినిమా నుంచి తొలగించిన ఓ కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సన్నివేశంలో అందాల భామ కాజల్ అగర్వాల్ కూడా ఉండటం విశేషం.ఆన్‌లైన్‌లో, ముఖ్యంగా ఎక్స్ వేదికలో ప్రత్యక్షమైన ఈ వీడియోలో, కాజల్ అగర్వాల్ పోషించిన పాత్ర తన సంకుచిత భావాలు గల మామగారు, భర్త పెట్టే ఇబ్బందులతో తీవ్ర నిరాశకు లోనై ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుంది. అయితే, అదే సమయంలో సల్మాన్ ఖాన్ పాత్ర ఆమెను కాపాడుతుంది. అనంతరం, జీవితం ఎంత విలువైందో వివరిస్తూ, ఆమె అత్తమామల ఆలోచనా విధానం మారాలని హితవు పలికేలా సంభాషణ సాగుతుంది.ఈ తొలగించిన సన్నివేశం ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారింది.

ఇంతటి ప్రాముఖ్యత ఉన్న, బలమైన సందేశాన్నిచ్చే సన్నివేశాన్ని సినిమా ఫైనల్ కట్ నుంచి ఎందుకు తొలగించాల్సి వచ్చిందని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మహత్యల నివారణకు ఇలాంటి సన్నివేశాలు ఎంతో అవసరం. ఎంతో అందంగా చిత్రీకరించారు. సల్మాన్ చెప్పిన విధానం బాగుంది. దీన్ని ఎందుకు తొలగించారు?" అంటూ ఒక నెటిజన్ ట్వీట్ చేశారు.మరొక నెటిజన్, "ఈ సీన్‌ను ఎడిటింగ్‌లో ఎందుకు తీసేశారు? అని ప్రశ్నించారు. ప్రజలు చూడాల్సిన ముఖ్యమైన సన్నివేశం ఇది. ఎందుకింత పేలవమైన ఎడిటింగ్? అని అడిగారు. ఇలాంటి అభిప్రాయాలే మరికొందరు వ్యక్తం చేస్తూ, ఈ సన్నివేశం సినిమాలో ఉండి ఉంటే మరింత ప్రభావవంతంగా ఉండేదని వ్యాఖ్యానిస్తున్నారు.ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించిన 'సికందర్' చిత్రం ఈద్ సందర్భంగా విడుదలైంది.

ఇందులో సల్మాన్ ఖాన్, కాజల్ అగర్వాల్‌తో పాటు రష్మిక మందన్న, సత్యరాజ్, శర్మన్ జోషి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం ఈ తొలగించిన సన్నివేశంపై చిత్ర బృందం నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు.

## ఇక నాకు తెలుగు వచ్చేసినట్టే

### - కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి



హీరో నాని, 'కేజీఎఫ్' ఫేమ్ నటి 'శ్రీనిధి శెట్టి' జంటగా నటించిన 'హిట్ 3' చిత్రం మే 1వ తేదీన విడుదలకు సిద్ధమవుతోంది. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన సినిమా ఇది. ప్రస్తుతం ఈ చిత్ర బృందం ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటోంది. ఈ సందర్భంగా నాని, శ్రీనిధి శెట్టి ఓ ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొని సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను, తమ అనుభవాలను ప్రేక్షకులతో పంచుకున్నారు. టాలీవుడ్‌లోకి అడుగుపెట్టినప్పుడు మొదట్లో కొంత ఆందోళన చెందానని, అయితే నేచురల్ స్టార్ నానితో కలిసి పనిచేయడం ప్రారంభించాక ఆ వాతావరణం ఎంతో సౌకర్యవంతంగా మారిందని కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి తెలిపారు. తెలుగు భాషను నేర్చుకోవడం గురించి మాట్లాడుతూ, 70 శాతం భాషపై పట్టుసాధించానని అనుకుంటున్నాననీ... తెలుగు శబ్దాలు, సంభాషణలు వినడానికి చాలా బాగున్నాయని అన్నారు. నాని, చిత్ర బృందం సహాయంతో వేగంగా తెలుగు నేర్చుకోగలిగానని వివరించారు. ఇక నానీ మాట్లాడుతూ... శ్రీనిధి అంకితభావాన్ని, భాషను వేగంగా నేర్చుకుంటున్న తీరును ప్రశంసించారు. ఆమె ఉత్సాహం, సెట్‌కు కొత్త ఉత్తేజాన్ని తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రానికి ప్రధానంగా నటుడిగానే తన బాధ్యత నిర్వర్తించానని స్పష్టం చేశారు. సాధారణంగా తాను కథతో మమేకమై ప్రయాణించడానికి ఇష్టపడతాననీ, కానీ ఈ సినిమా విషయంలో దర్శకుడి ప్రతిభపై పూర్తి నమ్మకం ఉంచి నటనపైనే దృష్టి సారించానని చెప్పారు. మిక్కీ జె మేయర్ సంగీతం ఈ సినిమాకి హైలైట్ గా నిలుస్తుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ఓటీటీలో మలయాళ మిస్టరీ థ్రిల్లర్!



మలయాళంలో ఈ మధ్య కాలంలో విడుదలైన విభిన్నమైన సినిమాలలో 'అం అహః' ఒకటి. జనవరి 24వ తేదీన థియేటర్లకు ఈ సినిమా వచ్చింది. దిలీష్ పోతన్ .. దేవదర్శిని ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి, థామస్ కె సెబాస్టియన్ దర్శకత్వం వహించాడు.

గోపీసుందర్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతోంది.మలయాళంలో దిలీష్ పోతన్‌కి మంచి పేరు ఉంది. ఇక దేవదర్శిని తమిళ .. మలయాళ ప్రేక్షకులతో పాటు, తెలుగు ప్రేక్షకులకు కూడా తెలుసు. అలాంటి వీరి కాంబినేషన్ లో వచ్చిన ఈ సినిమా, కంటెంట్ పరంగా ఆడియన్స్‌ను ఆకట్టుకుంటోందని తెలుస్తోంది. లొకేషన్స్ కి .. ఫొటోగ్రఫీకి మంచి మార్కులు పడ్డాయని అంటున్నారు. కథ విషయానికి వస్తే .. స్టీఫెన్ రోడ్ కాంట్రాక్టర్ గా పనిచేస్తూ ఉంటాడు. తనకి అప్పగించిన పనిని పూర్తిచేయడం కోసం అతను ఓ కొండప్రాంతానికి వెళతాడు. అడవికి సమీపంలోని ఆ గ్రామంలో చిత్రమైన సంఘటనలు జరుగుతున్నట్టుగా అతని దృష్టికి వస్తుంది. అప్పుడు అతను ఏం చేస్తాడు? ఫలితంగా ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది? అనేది కథ. త్వరలోనే ఈ సినిమా తెలుగులోను అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## సినిమాకు హిట్టు టాక్..

### కలెక్షన్స్ మాత్రం దారుణం

**బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'కేసరి చాప్టర్ 2' . అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ జలియన్ వాలాబాగ్ అనేది ట్యాగ్‌లైన్. మాధవన్, రెజీనా కసాండ్రా, అనన్య పాండే కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు కరణ్ సింగ్ త్యాగీ దర్శకత్వం వహించగా.. ధర్మ ప్రొడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహార్ ఈ సినిమాను నిర్మించాడు. సమ్మర్ కానుకగా ఈ చిత్రం ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు హిట్టు టాక్ వచ్చిన కూడా కలెక్షన్స్ మాత్రం దారుణంగా ఉన్నాయి.ఈ చిత్రం 5 రోజుల్లో రూ.39.16 కోట్ల నెట్ కలెక్షన్స్(%వీశీజఅవ జశీశ్రీశ్రీవష్ఏఱశీఅ%) మాత్రమే సాధించింది. ఈ విషయాన్ని సదరు నిర్మాణ సంస్థనే అధికారికంగా ప్రకటించింది. మూవీకి పాజిటివ్ టాక్ వచ్చి 5 రోజుల్లో రూ.100 కోట్లు సాధించాల్సిందిపోయి.. కేవలం రూ.40 కోట్లు కూడా దాటకపోవడంతో రూ.100 కోట్ల మార్క్ అందుకోవడానికి ఇంకెన్ని రోజులు పడుతుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు యాక్షన్ సన్నివేశాలు కూడా లేకపోవడంతో ఓటీటీలోకి వచ్చాక ఈ సైలెంట్ డ్రామాను చూద్దామని ప్రేక్షకుల ఎదురుచూస్తున్నారు.**




## ఉగ్రదాడి ఘటనపై స్పందించిన షారుక్ ఖాన్

జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గాంలో జరిగిన భీకర ఉగ్రదాడిలో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మంగళవారం, ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న పర్యటకులపై ఉగ్రవాదులు అకస్మాత్తుగా దాడి చేశారు. ఈ దాడిని సినీ ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. తాజాగా ఈ ఘటనపై బాలీవుడ్ బాద్‌షా షారుక్ ఖాన్ ఎక్స్ వేదికగా స్పందించాడు. పహల్గాంలో జరిగిన భీకర ఉగ్రదాడి ఘటనపై ఉన్న బాధను, కోపాన్ని ఈ ఘటనను మాటల్లో వ్యక్తపరచడం కష్టం. ఇలాంటి సమయంలో, దేవుడి వైపు తిరిగి, బాధిత కుటుంబాల కోసం ప్రార్థన చేయడం తప్ప వేరే దిక్కు లేదు. ఈ దుర్ఘటనలో బాధితులైన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. మనమందరం ఒక దేశంగా ఐక్యంగా, బలంగా నిలబడి ఈ హేయమైన చర్యకు పాల్పడిన వారికి న్యాయం జరిగేలా చూద్దామంటూ షారుక్ రాసుకొచ్చాడు.



## రాజన్న సేవలో...

### జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి పుష్పలత




వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి శ్రేణి అదనపు న్యాయమూర్తి పుష్పలత బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకున్నారు.దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వచనం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు. వీరి వెంట ప్రధాన ఆలయ పర్యవేక్షకులు జి శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ ఇంచార్జి సింహాచార్యులు, ఇతర ఆలయ సిబ్బంది ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ఈ-బైక్ ల వినియోగం హర్షణీయం

**- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్ - వేములవాడలో ఎలక్ట్రిక్ బైక్ షోరూం ప్రారంభం**

వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో బుధవారం శ్రీ మంజునాథ ఎలక్ట్రికల్ బైక్ షోరూం ను వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా షోరూంను ప్రారంభించారు. అనంతరం షోరూం నిర్వాహకులు కోడం శ్రీనివాస్, ఆది శ్రీనివాస్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణకు, పెట్రోల్ వినియోగాన్ని నియంత్రించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలు ఎంతగానో దోహదపడుతాయని, పర్యావరణ పరిరక్షణ దిశగా ఎలక్ట్రిక్ బైక్ షోరూం ప్రారంభం శుభ పరిణామమని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని నేని కరుణాకర్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు



సిద్ధంశెట్టి వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. మద్ది సత్యనారాయణ, కొత్త అనిల్ కుమార్, యువ నాయకులు ఆది కార్తీక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖమ్మం గణేష్, ఆటో కన్సల్టెన్సీ యూనియన్



అధ్యక్షులు ఆడేపు మల్లేశం, మాజీ కౌన్సిలర్ తూమ్ మధు, ఎన్యుజెఐ ప్రెస్ అధ్యక్షుడు కోడం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు పుల్కం రాజు, అంబటి చందు, నెహ్రూ, బిల్లా కృష్ణ, గెంట్యాల రమేష్, బత్తుల నాగరాజు, చెట్టిపల్లి మల్లారెడ్డి, భోగ వేణు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా చీకోటి రమేష్ - సునీత దంపతుల తనయ వివాహం

**- ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరు..!**

**నవ దంపతులకు ఆశీర్వాదం..!!**



వేములవాడ, (ప్రశ్న న్యూస్) వేములవాడకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చీకోటి రమేష్-సునీత దంపతుల ఏకైక కుమార్తె చి.ల.సౌ. నవిత- చి. సాయికుమార్ వివాహ వేడుక బుధవారం



అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుక స్థానిక శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల,ప్రముఖుల సమక్షంలో నవ వధూవరుల కళ్యాణం సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి ముఖ్య అతిథిగా వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై, నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ,వ్యాపార,సామాజిక ప్రముఖులు పాల్గొన్నారు. వేడుక మొత్తం సాంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.

# వేములవాడలో బిజేపీలోకి భారీగా చేరికలు

**- సుమారు 100 మందికి పైగా యువత,మహిళలు బీజేపీలో చేరిక**

**వెములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని 17వ వార్డు జాతర గ్రౌండ్ వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీలోకి సుమారు 100 మందికి పైగా యువకులు,మహిళలు చేరారు. ఈ కార్యక్రమం యువ నాయకుడు బచ్చు వంశీకృష్ణ సమక్షంలో,భాజపా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ, "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,కేంద్రమంత్రి బండి సంజయ్ ఆశయాల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను" అని తెలిపారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ,రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని యువతను పార్టీలోకి తీసుకురావడం ఆనందదాయకం. ఇది బీజేపీకి కొత్త ఊపును ఇస్తుందని అన్నారు.అనంతరం భాజపా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, "ఈ రోజు వేములవాడ బీజేపీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని, నా అధ్యక్షతన మొదటిసారిగా ఇటువంటి భారీ చేరికలు జరగడం



గర్వకారణమని, ఇకముందు ప్రతీ వార్డులో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్,



వార్డు నాయకులు గుంటి కనకయ్య, కోల మారుతి, దన్ను, పట్టణ కార్యదర్శి జవాజి రాజశేఖర్, పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి 17వ వార్డు నుంచి ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## వేములవాడ ఆలయ హుండీ లెక్కింపు

**- 29 రోజుల్లో రూ.2 కోట్ల ఆదాయం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని హుండీ లెక్కింపు బుధవారం ఆలయ ప్రాంగణంలోని ఓపెన్ స్లాబ్ వద్ద నిర్వహించగా, 29 రోజుల కాలానికిగాను ఆలయానికి రూ. 2 కోట్లు 1 లక్ష 53 వెయ్యి 852 రూపాయలు ఆదాయం సమకూరింది. అదేవిధంగా మిశ్రమ బంగారం 184 గ్రాములు, వెండి 12 కిలోలు 300 గ్రాములు లభించాయి. ఈ లెక్కింపును ఆలయ ఈఓ కె. వినోద్ రెడ్డి పర్యవేక్షించారు. జగిత్యాల డివిజన్ నుండి సహాయ కమిషనర్ కార్యాలయ ఇన్స్పెక్టర్, ఎస్పీఎఫ్ సిబ్బంది ఈ ప్రక్రియను సమీక్షించారు. లెక్కింపులో ఆలయ సిబ్బంది, శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి సభ్యులు భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా భక్తుల విరాళాలతో ఆలయ అభివృద్ధి మరింత వేగంగా సాగుతుందని అధికారులు తెలిపారు.

## అమాయకుల పై ఉగ్రదాడి పై కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలి: వినోద్ ముదిరాజ్



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) జమ్మూకాశ్మీర్ లోని పహాల్గామ్ లో అమాయకుల పై ఉగ్రవాదులు జరిపిన దాడులు అమానుషమని జాతీయ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్ అన్నారు. అమాయకుల పై ఉగ్రదాడి తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంతో మంది అమాయకులను ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని, తక్షణమే ఉగ్రవాదుల పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉగ్రవాదాన్ని ప్రేరేపించే ఎవరినైనా సరే ఉపేక్షించకుండా కఠిన శిక్షలు విధించాలని వినోద్ ముదిరాజ్ అన్నారు. ఉగ్రదాడిలో 20మందికి పైగా మృతి చెందడం తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370 ఎత్తివేత తరువాత జమ్ముకాశ్మీర్ అంతా ప్రశాంతంగా ఉందని ఎన్ డి ఏ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం ఉట్టిదేనని,ఆర్టికల్ 370 వచ్చిన తర్వాత అక్కడ ఎవరైనా భూములు కొనుక్కోవచ్చు , వ్యాపారాలు చేసుకోవచ్చు అని చెప్పిన బీజేపీ ప్రభుత్వం అక్కడికి సామాన్యులు పర్యటనకు వెళితే కాపాడలేని దుస్థితిలో ఉన్న బిజెపి ప్రభుత్వం అని అన్నారు. కాశ్మీర్లో ఉగ్రవాదులు ఇంకా తలదాచుకుంటున్నారని, నిన్నటి దాడితో రుజువైందని, ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ఉగ్రవాదాన్ని అణిచి వేయాలని అన్నారు. సాధారణ పర్యాటక ప్రజలకు రక్షణ కల్పించలేని దుస్థితిలో ఉన్న బి.జె.పి ప్రభుత్వం ఎంతోకాలం మనుగడ సాగించలేదని ధ్వజమెత్తరు. ఉగ్రదాడి లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నామని తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన ఈ కార్యక్రమంలో పాల్గొన్న పేద ప్రజలు



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మండలం నాగారం గ్రామంలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరహరి ఐఏఎ . సార్ సూచన మేరకు ఉచిత నేత్ర వైద్య శిబిరం బూడిది రాజయ్య రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గారి సహకారంతో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 150 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించగా కంటి సమస్యలు ఉన్నవారికి హైదరాబాద్ లోని శంకర ఐ విజన్ సెంటర్ కు పంపించడం జరుగుతుందని ఇంచార్జి పరికిపండ్ల రామ్ తెలిపారు. అలాగే ఎవరైతే ఈ శిబిరానికి సమస్యలు ఉండి రాలేకపోయినవారు బసంత నగర్ లోని ఆలయ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ కి వచ్చి ఉచిత వైద్య పరీక్షలు చేయించు కోవలసినదిగా కోరినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈఓ %%. రమేష్ బాబు, అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్, ఉమేశ్వర్ వాసు, అరకొండ వెంకటేశ్వర్లు, ఈర్ల శ్రీనివాస్, రామంచ తిరుపతి, కొలుగూరి వెంకటేష్, సతీష్, లంక సురేష్ నాగారం గ్రామ సభ్యులు జంగిలి శ్రీనివాస్,ఉరకొండ సురేష్, బెల్లంకొండ రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పహాల్గాం ఉగ్రదాడిపై వేములవాడ బీజేపీ ఆగ్రహం

**- కొవ్వొత్తుల ర్యాలీలో పాకిస్థాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు**




వేములవాడ,(ప్రశ్న న్యూస్) జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గాం ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ఈ ఘటనపై వేములవాడలో బీజేపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ "ఇది మానవత్వంపై దాడి. ఉగ్రవాదాన్ని నిర్మూలించాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. ర్యాలీ సందర్భంగా బీజేపీ శ్రేణులు "పాకిస్తాన్ డౌన్ డౌన్", "ఉగ్రవాదం నశించాలి", "భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు చేశారు. డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా సాగి అమరవీరుల స్థూపం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా మృతుల ఆత్మలకు శాంతి కలుగాలని మౌనప్రార్థన నిర్వహించారు. జమ్మూలో జరిగిన దాడిలో ఇప్పటివరకు 28 మంది ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు వెల్లడించారు. మృతుల్లో పర్యాటకులతో పాటు స్థానిక పౌరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంటి మహేష్, పిన్నింటి హన్మాండ్లు, సగ్గు రాహుల్, కటుకం శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, రేగుల శ్రీకాంత్ తదితర భాజపా నాయకులు పాల్గొన్నారు.

**- భద్రతా బలగాల పట్ల సంఘీభావం వ్యక్తం చేయండి**

**- బీజేపీ పిలుపు**

ఉగ్రదాడులు భారత జాతి మనోబలాన్ని దెబ్బతీయలేవని స్పష్టం చేసిన బీజేపీ నాయకులు హెచ్చరించారు. భద్రతా బలగాలు ధైర్యంగా ఎదుర్కొంటున్నాయని, ప్రజలంతా వారి పట్ల మద్దతుగా నిలవాలని భాజపా నాయకులు కోరారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన




మంథని(: ప్రశ్న న్యూస్) కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం మంథని మండలం, చిన్న ఓదెల గ్రామ మున్నూరు కాపు కులస్తులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరాన్ని మున్నూరు కాపు సంఘం ఎడ్ల పద్మ బాపు ప్రారంభించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ... మారుమూల గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సివిల్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అసోసియేషన్



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ సీనియర్ సివిల్ కోర్టులో ఇటీవలే బాధ్యతలు చేపట్టిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ ను వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి,ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పెంట రాజు, నాగుల సంపత్ కుమార్, కనికరపు శ్రీనివాస్, బొజ్జ మహేందర్, రాజూరి రమేష్, బీమా మహేష్ బాబు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత,నాయిమా నాసారి పాల్గొన్నారు.

# అనుమతులు ఒకచోట తవ్వకాలు మరోచోట

# అధికారుల కనుసైగల్లో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

**విచ్చలవిడిగా రాత్రి పగలు తేడా లేకుండా మట్టి మాఫియా**






జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) మండల పరిధిలో రాత్రింబగళ్లు తేడా లేకుండా విచ్చవిడిగా ఇష్ట రాజ్యముగా మట్టి మాఫియా జరుగుతుంది.క్వారీ నిర్వహణ కోసం మైనింగ్ అధికారులు కొంతమేర భూమిని కేటాయించి 20 సంవత్సరాలు క్వారీ నిర్వహణ కోసం అనుమతులు ఇచ్చారు. కానీ అనుమతులు ఇచ్చిన ప్రాంతాన్ని వదిలి మరో ప్రాంతంలో మట్టి తవ్వకాల కోసం గుట్టలను చెరబట్టి ప్రకృతి విధ్వంసానికి దిగుతున్నారు. క్వారీల వద్దకు వెళ్లేందుకు ఎవరూ సాహసించడం లేదు. ఎవరైనా ధైర్యం చేయాలనుకున్నా మట్టి అక్రమార్కుల బెదిరింపులకు మండల ప్రజలు భయభ్రాంతులకు గురైతున్నారు. దీనికి తోడు క్వారీల సమీపంలో సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని అక్రమ దందాకు తెరలేపారు. ఏజెన్సీలో క్వారీ నిర్వహణ కోసం గిరిజనేతరులకు 20 సంవత్సరాల లీజ్ తో కొన్ని ఎకరాలను నిబంధనల మేరకు ఏజెన్సీలో మైనింగ్ అధికారులు క్రషర్ మిల్లు ఏర్పాటు కోసం కేటాయించారు. ఇది కూడా నిబంధనల మేరకే తవ్వకాలు చేపట్టాలని స్పష్టంగా ఆదేశించారు. అధికారుల ఇచ్చిన ప్రాంతాన్ని వదిలి ఇతర ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు సాగిస్తూ తమకు అనుమతులు ఉన్నాయంటూ మైనింగ్ అధికారులు ఇచ్చిన అనుమతులు చూపెడుతూ మండల ప్రజలను పక్కదారి పట్టించి గుట్టలను విధ్వంసం చేస్తూ పర్యావరణాన్ని చెరబడుతున్నారు. మట్టి తవ్వకాల్లో భారీ వృక్షాలు సైతం నేలకొరుగుతుండడంతో ప్రకృతి ప్రేమికులు మండలాన్ని కాపాడాలంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా గుట్టలను విధ్వంసం చేస్తున్న ఫోటోలతో ప్రచారం నిర్వహిస్తుండటం గమనార్హం. ఇదంతా మండల కేంద్రానికి కూతవేటు దూరంలో జరుగుతున్నా, నిత్యం రెవెన్యూ కార్యాలయం మీదుగా భారీ వాహనాలతో మట్టి లారీలు రాకపోకలు సాగిస్తున్నా అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనక ఆంతర్యం ఏమిటో అని అంతా చర్చించుకుంటున్నారు.

**తవ్వకాలపై ఉన్నతాధికారులకు నివేదిక**

ఈ విషయమై జూలూరుపాడు తాసీల్దార్ స్వాతిబిందును వివరణ కోరగా వీరభద్రపురం సమీపంలోని గుట్టల్లో ఉన్న పట్టా భూమిని 20 సంవత్సరాలకు లీజు తీసుకున్నారు. మైనింగ్ అనుమతులతో క్వారీ నిర్వహణ కోసం మట్టి తవ్వకాలు చేపడుతున్నారు.

పట్టా భూమి కావడం వల్ల తమ పరిధిలోకి రాదన్నారు. మైనింగ్ అధికారుల అనుమతులు ఉన్నందున రోడ్డు నిర్వహణ, క్వారీ నిర్వహణ కోసం తవ్వకాలు చేపట్టుకోవచ్చని తెలిపారు. తవ్వకాలపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి, ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు ఆమె తెలిపారు.

# సివిల్స్ విజేతలకు తోడు, నీడగా టీం సాయి ఫౌండేషన్

- ఏరైస్ ద్వారా శిక్షణ తీసుకున్న 9 మందికి ఐఏఎస్, ఐపీఎస్ ర్యాంకులు
- 2025లో విప్లవాత్మక విజయం సాధించిన టీం సాయి ఫౌండేషన్
- 12 మందిలో జయకేతనం ఎగరేసిన 9 మంది సివిల్స్ అభ్యర్థులు
- 2025 యూపీఎస్సీలో ఏరైస్ ప్రోగ్రాం ద్వారా దేశానికి 9 మంది సివిల్ సర్వెంట్స్




సికింద్రాబాద్ ( ప్రశ్న న్యూస్ ) టీం సాయి ఆధ్వర్యంలో నడుస్తున్న ఏరైస్ కార్యక్రమం, భారత భవిష్యత్ ను నిర్మించే అఖిల భారత సర్వీస్ పోస్టులు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ , ఇండియన్ పోలీస్ సర్వీస్ లాంటి వాటికి ఎంపికైన 9 మంది అభ్యర్థులకు టీం సాయి ఫౌండేషన్, ఏరైస్ అనే స్పెషల్ ప్రోగ్రామ్ ద్వారా చేయూతనిచ్చింది. మొత్తం12 మందికి మౌలిక సదుపాయాలు అందించింది. ఇందులో 2025 యూపీఎస్సీ ఫలితాల్లో 9 మంది చారిత్రక విజయాలు నమోదు చేశారు. దీంతో టీం సాయి ఫౌండేషన్ దేశ నిర్మాణంలో మరో కీలక ఘట్టాన్ని నమోదు చేసింది.

ఈ మేరకు టీం సాయి ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు పీఎం సాయి ప్రసాద్

ఏరైస్ ప్రోగ్రామ్ ద్వారా సివిల్స్ సాధించిన విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది తాము అద్భుతమైన విజయం సాధించామని హర్షం వ్యక్తం చేశారు.

2024లో తమ ఫౌండేషన్ సహకారంతో నలుగురు అభ్యర్థులు సివిల్స్ విజేతలుగా నిలిచారని సాయి గుర్తు చేశారు. ఇక అంతకు ముందు ప్రారంభ బ్యాచ్‌లో తొలిసారిగా ముగ్గురు అభ్యర్థులు సివిల్స్ లో ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగరేశారని స్పష్టం చేశారు.

**సివిల్స్ 2025 విజేతల జాబితా ఇదే:**

1. డొమ్మేటి వినయ్ – ర్యాంక్ 274
2. అఖిలేష్ కుమార్ సింగ్ – ర్యాంక్ 331
3. శుభేందు శేఖర్ సింగ్ – ర్యాంక్ 349
4. మనీష్ –ర్యాంక్ 356
5. పొటుపురెడ్డి భర్గవ్ – ర్యాంక్ 455
6. జితేంద్ర కుమార్ – ర్యాంక్ 599
7. సచిన్ పంవార్ – ర్యాంక్ 612
8. డా. ప్రత్యూష్ పెండెం – ర్యాంక్ 797
9. దినేష్ గోడారా – ర్యాంక్ 319

**ఏరైస్ ప్రోగ్రాం ప్రత్యేకత ఏంటంటే:**

ఇది కేవలం చదువు గురించే కాదుమనోబలాన్ని పెంచే ఒక అద్భుతమైన ట్రైనింగ్ కార్యక్రమం. ఇక్కడ విద్యార్థులకు ఉచిత నివాసం, ఆహారం, నెలవారీ స్టైఫండ్, గ్రంధాలయ వనరులతో పాటు రిటైర్డ్ బ్యూరోక్రాట్లు మరియు క్రీడా ప్రముఖుల నుంచి నాణ్యమైన శిక్షణ అందిస్తారు.టీం సాయి అనేది యువత ఆధారిత వాలంటీర్ నెట్‌వర్క్, కోవిడ్ సమయంలో వేల కుటుంబాలకు అండగా నిలిచింది. ఎలాంటి డొనేషన్లు స్వీకరించకుండా సేవలతో ముందంజ వేస్తున్నాము అని ఆయన ప్రకటించారు.టీం సాయి ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే అనేక దఫాలుగా విద్య, క్రీడలు, బాలికల అభివృద్ధి, ఆలయ సంరక్షణ, ఆరోగ్యం వంటి అనేక రంగాల్లో విస్తరించి, ఎన్నో సేవా కార్యక్రమాలతో వేలాది జీవితాలను మానవతా స్పూర్తితో మలుస్తోందన్నారు.

ఈ విజయవంతమైన ర్యాంకులు సాధించడంలో నిర్విరామమైన కృషి చేసిన విజేతలు నూతన భారత సమాజాన్ని నిర్మించడంలో, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో భాగస్వామ్యులు అవుతారని పీఎం సాయి ప్రసాద్ ఆకాంక్షించారు.

# 3నెలలు కావస్తున్న ఆర్టిఐ కి

# సమాధానాలు ఇవ్వని బేగంపేట సర్కిల్ ఏసిపి

- టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆర్టిఐ చట్టమంటే భయమెందుకు.?
- తప్పుడు సమాధానాలు పొంతలు లేని వివరాలతో కాలక్షేపం చేస్తున్న అధికారులు
- ఆర్టిఏ చట్టంతో అవినీతి బయటపడుతుందో అంటూ చట్టాన్ని బుట్ట దాఖలు చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది కనుసైగల్లోనే బేగంపేట సర్కిల్లో అనేక అవినీతి అక్రమాలు
- జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి, జోనల్ కమిషనర్ రవి కిరణ్ ఆదేశాలు దిక్కు లేదా.?

సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) ఆర్టిఐ చట్టాన్ని జిహెచ్ఎంసి అధికారులు తుంగలో తొక్కుతున్నారు. కావాలని సమాధానాలు ఇవ్వకుండా కాలక్షేపం చేస్తున్నారు. బేగంపేట సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ విభాగమునందు అక్రమ నిర్మాణాల కోసం ఫిబ్రవరి 31 నాడు ఆర్టిఐ సహచట్టం ద్వారా అప్లికేషన్ ఇస్తే ఏప్రిల్ 24 తేదీ వరకు కూడా సమాధానాలు ఇవ్వకుండా ఆర్టిఏ చట్టాన్ని బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్, ఏసిపి తుంగలో తొక్కుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి అక్రమాలు బయటపడతాయని ఆర్టిఐ ఫిర్యాదుదారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని కావాలని నెలల కొద్ది కాలక్షేపం చేస్తూ అక్రమ నిర్మాణదారులకు ఏదో ఒక రకంగా టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది పూర్తిగా సహకరిస్తున్నారు. బేగంపేట సర్కిల్లో అక్రమ నిర్మాణాలపై స్థానిక నాయకులు అనేక ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోవడంలో ఏసిపి సుస్మిత పూర్తిగా విఫలం చెందారని దానితోపాటు ఆర్టిఏ చట్టంలో 3 నెలలు కావస్తున్న కావాలని ఇప్పటివరకు సమాధానం ఇవ్వకపోవడం చూస్తుంటే బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎంత భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారో ఉన్నత అధికారులే అర్థం చేసుకోవాలి. డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ అనేక సూచనలు చేసిన ఇక్కడ టౌన్ ప్లానింగ్ ఏసీపీకి సిబ్బందికి అసలు లెక్క లేకుండా పోయింది. అక్రమ నిర్మాణాల వద్ద వసూళ్ల దందా చేసుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారు వీళ్లపై ఏసీబీ దాడులు చేయాలని స్థానిక నాయకులు ఫిర్యాదులు చేసిన ఎసిబీ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. దానికి తోడు ఆర్టిఏ చట్టాన్ని కూడా తుంగలో తొక్కిమరి అక్రమ నిర్మాణదారులకు సహకరిస్తున్నారంటే టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి ఎంత తీవ్రస్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి సుస్మిత నిర్లక్ష్యం వల్లే ఆర్టిఏ చట్టానికి సమాధానాలు ఇవ్వడం లేదంటూ ఆర్టిఐ సిద్ధం చేసే అధికారులు సిబ్బంది చెప్పడం విడ్డూరంగా మారింది. అధికారుల అవినీతిని కొంతమంది సిబ్బంది ప్రశ్నిస్తున్న ఉన్నత అధికారులు మాత్రం మాకేం సంబంధం లేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు. సాక్షాత్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ పలు ఆదేశాలు ఇచ్చిన బేగంపేట సర్కిల్ ఏసిపి సుస్మిత చెత్త బుట్ట దాఖలు చేయడం చూస్తుంటే అసలు జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ అంటే బేగంపేట సర్కిల్ ఏసీపీకి లెక్కలేదా అంటూ స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల సిబ్బంది అవినీతి, నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# పాకిస్తాన్‌కి బుద్ధి చెబుతాం: కిషన్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పహెల్గాంలో టూరిస్టులపై కాల్పులకు పాల్పడిన ఉగ్రవాదులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని ట్యాంక్‌బండ్ దగ్గర బీజేపీ నేతలు నిరసనకు దిగారు. ఇందులో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఈటల రాజేందర్ పాల్గొన్నారు. భారత్‌పై ఉగ్రవాదులను చేయిస్తున్న పాకిస్థాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిందువులను టార్గెట్ చేసి జరిగిన దాడిని ప్రపంచం అంతా ఖండిస్తోందని అన్నారు. పాకిస్థాన్‌లో అసమర్థ నాయకత్వం ఉందని కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి, అప్పులు అడుక్కుంటున్న పాకిస్తాన్, భారత్ లో దాడులు చేయిస్తోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. పాకిస్తాన్ కు మోడీ ప్రభుత్వం తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. పహెల్గాం దాడికి నిరసనగా తెలంగాణ అంతటా బీజేపీ శ్రేణులు నిరసనలు చేపట్టారు. సాయంత్రం రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో బీజేపీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీలు జరిగాయి.

# భారత్ దాడిపై పాకిస్తాన్‌కి టెన్షన్

**– రావల్పిండికి పాక్ యుద్ధ విమానాలు**






**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత పాకిస్థాన్ మిలిటరీ అప్రమత్తమైంది. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ సర్జికల్ స్ట్రయిక్ జరుగుతుందని పాకిస్తాన్ సైన్యం ఊహిస్తోంది. అందుకే ఆ దేశ యుద్ధ విమానాలు కరాచీ నుంచి ఉత్తరాన ఉన్న వైమానిక స్థావరాలకు బయల్దేరినట్టు తెలుస్తోంది. ఎక్స్‌లో విమానాల ట్రాకింగ్ స్క్రీన్ షాట్లను నెటిజన్లు కొందరు షేర్ చేశారు. ఆ స్క్రీన్ షాట్లను చూస్తే... కరాచీలోని సౌత్ ఎయిర్‌కమాండ్ నుంచి నార్త్ వైపుగా లాహోర్, రావల్పిండి దగ్గర్లోని స్థావరాల వైపుగా పాక్ ఎయిర్‌ఫోర్స్ విమానాలు బయల్దేరుతున్నాయి. రావల్పిండిలో పాక్‌కు అత్యంత కీలకమైన నూర్‌ఖాన్ బేస్ ఉంది. ఇది భారత్ కి దగ్గర్లో ఉన్న వైమానిక స్థావరం. ఒక రవాణా విమానంతో పాటు నిఘా కార్యకలాపాలు, వీఐపీలను తరలించేందుకు వాడే విమానాన్ని కూడా నార్త్ సైడ్ కి తరలించినట్టు తెలుస్తోంది. గతంలో పుల్వామాపై ఉగ్రవాద దాడికి భారత్ గట్టి షాక్ ఇచ్చింది. బాలాకోట్‌లోని జైషే మహమ్మద్ గ్రూప్ శిక్షణ శిబిరాలపై వైమానిక దాడులు నిర్వహించింది. అప్పట్లో పాకిస్తాన్ అప్రమత్తంగా లేకపోవడంతో వందల సంఖ్యలో టెర్రరిస్టులు, భారత్ సర్జికల్ స్ట్రయిక్స్ లో చనిపోయారు. అందుకే ఈసారి పాకిస్థాన్ అలెర్ట్ అయినట్టు తెలుస్తోంది. అయితే పహల్గాంలో దాడిపై పాకిస్థాన్ స్పందించింది. ఈ ఘటనతో తమకు సంబంధం లేదని తెలిపింది. ఉగ్రవాదుల్ని రెచ్చగొట్టిన పాక్ ఆర్మీ చీఫ్ స్పీచ్ జమ్ముకశ్మీర్ లో ఉగ్రవాద దాడికి ఈమధ్య పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ రెచ్చగొట్టే ప్రసంగమే కారణమని తెలుస్తోంది. ఇటీవల ఓవర్సీస్ పాకిస్థాన్ కన్వెన్షన్‌లో మాట్లాడిన ఆయన, కశ్మీర్ తమ గొంతులోని రక్తనాళంలా ఉందనీ, భవిష్యత్తులోనూ ఉంటుంది. కశ్మీరీ సోదరుల పోరాటంలో.. వారిని ఒంటరిగా వదిలేయం. మీరు మీ పిల్లలకు పాకిస్థాన్ కథ చెప్పండి. మన జీవితంలోని ప్రతి అంశంలోనూ హిందువుల కంటే మనం భిన్నంగా ఉంటాం. మన మతం, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షలు భిన్నమైనవి. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది. మనవి రెండు దేశాలు' అని మునీర్ కామెంట్ చేశారు. ఆ తర్వాత జరిగిన ఈ పహల్గాం దాడిలో హిందువులనే టార్గెట్ చేసుకొని కాల్పులు జరిపారు. ఆర్మీ చీఫ్ చేసిన హిందూ, ముస్లిం వ్యాఖ్యలే ఉగ్రవాదుల దాడులకు కారణమయ్యాయని ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తమవుతోంది. 2019లో పుల్వామాలో సీఆర్‌పీఎఫ్ వాహనంపై దాడి జరిగినప్పుడు మునీర్ పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐకి అధిపతి గా ఉన్నారు. ఆ దాడి కూడా ఆయనే చేయించారని చెబుతారు. ఇప్పుడు ఆయనే ఆర్మీ చీఫ్ కావడంతో భారత్‌ను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్నారన్న టాక్ నడుస్తోంది.

# అక్రమ నిర్మాణం కూల్చివేత

**– అక్రమ నిర్మాణాలు చేస్తే కూల్చివేతలు తప్పవు**



**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను సికింద్రాబాద్ సర్కిల్ ఏసీపి బాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూచివేశారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను చేస్తే సహించేది లేదని కొంతమంది అక్రమ నిర్మాణదారులు రాజకీయ నాయకుల, ప్రజాప్రతినిధుల పేరు చెప్పి నిర్మాణాలు చేస్తున్నారని వాటిని తప్పకుండా కూల్చివేస్తామన్నారు. అదే కాకుండా ఇటీవల సీతాఫలమండి, బౌద్ధ నగర్ డివిజన్లో అక్రమ నిర్మాణాలు చాలా ఏర్పడ్డాయని వాటిని కూల్చివేతలు చేస్తామన్నారు. పత్రికల్లో వచ్చిన కథనాలపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఏసీపీ బాల శ్రీనివాస్ పేర్కొన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588